

# వినాయక చవితి శుభాకాంక్షలు

పాఠకులకు, ప్రకటన కర్తలకు, జర్నలిస్టు మిత్రులకు, అధికారులకు, నాయకులకు, వ్యాపార, వాణిజ్యవేత్తలకు, కాంట్రాక్టర్లకు, కవులకు, కళాకారులకు, మహిళామణులకు, ప్రతీ ఒక్కరికీ వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు.. ఈ సందర్భంగా బుధవారం కార్యాలయానికి సెలవు. పున:దర్శనం గురువారం. ప్రభాత సమాచార యాజమాన్యం

ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక



# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ బుధవారం | 27 ఆగస్టు 2025 | ■ 13 పేజీలు




# ఘన సేవలందుకో.. గణనాథా..

7

■ వినాయక చవితికి ఏర్పాట్లు పూర్తి ■ పట్టణాలు, పల్లెల్లో వినాయకుల సందడి ■ వైవిధ్య రూపాల్లో వినాయక ప్రతిమలు ■ ఏకదంతుడికి భక్తుల ఘన స్వాగతం

■ ఊరూరా గణనాథుల సందడి ■ మట్టి వినాయకుడికి పెరుగుతున్న ప్రాధాన్యత ■ ఆందంగా వేదికల అలంకరణ ■ నేటి నుంచి వినాయక నవరాత్రి ఉత్సవాలు

విఘ్నాలు తొలగించే ఆదిదేవుడి పండుగకు ఊరూవాడా సిద్ధమైంది.. మతాలకతీతంగా తొమ్మిది రోజులపాటు జరుపుకునే వేడుకలకు మండపాలన్నీ ముస్తాబయ్యాయి.. నేటి నుంచి వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానుండటంతో ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో సందడి వాతావరణం కనిపిస్తోంది.. వివిధ రకాల పూజలు, పత్రాలు, ఫలాలతో గణనాథుడిని కొలిచేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాల్లో నవరాత్రి శోభ సంతరించుకుంది. తొమ్మిది రోజులపాటు పల్లె, పట్టణం మార్మోగనుంది.. మండపాలల్లో ప్రతిష్ఠించేందుకు ప్రతిమలను కొనుగోలు చేసి వాహనాల్లో తరలిస్తున్నారు.




13

## ఎదుగుదలను చూసి ఓర్వలేకనే ఫహీం ఖురేషిపై బీఆర్ఎస్ దుష్ప్రచారం

**రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అల్మాస్ ఖాన్**

రాజకీయంగా అంచెలు,అంచెలుగా ఎదుగుతున్న రాష్ట్ర మైనారిటీ విద్యా సంస్థల చైర్మన్ ఫహీం ఖురేషి ఎదుగుదలను చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు ఆయనపై దుష్ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అల్మాస్ ఖాన్ అన్నారు. రాజకీయాల్లో ఫహీం ఖురేషి వేగంగా ఎదుగుతున్న తీరును వారు జీర్ణించుకోలేక ఈర్ష్య తో ఆయన్ను అబాసూపాలు చేసేందుకు కుట్ర పన్నుతున్నారని అల్మాస్ ఖాన్ ఆరోపించారు.బిఆర్ఎస్ నాయకులు తమ పద్దతి మార్చుకొక పోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఫహీం ఖురేషి నిజాయితీ గల నాయకుడని అన్నారు. రాహుల్ గాంధీ, మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో నడుచుకొంటూ కాంగ్రెస్ పార్టీ నైతిక విలువలు కాపాడుతు ముందుకు వెళ్తున్న మైనారిటీ నాయకుడి పై బిఆర్ఎస్ నాయకులు పనిగట్టుకొని దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అల్మాస్ ఖాన్ పేర్కొన్నారు.

11




# పంచాయతీకి రెడీ

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

■ ఓటర్లత జాబితా సవరణకు ఈసీ షెడ్యూల్ ■ ఓటర్ లిస్ట్ విడుదల ■ 2రోజుల పాటు పార్టీలతో సమావేశం

■ ఓటరుత జాబితాపై అభ్యంతరాల స్వీకరణ ■ సెప్టెంబర్ 25న తుదిత జాబితా విడుదల

స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిపై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లో ఫొటోతో కూడిన ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని జిల్లా పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. ఆగస్టు 28వ తేదీలోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది.

## మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ అందించాలి

4లో

■ కుట్టుమిషన్, బ్యూటీపార్లర్ రంగాల్లో శిక్షణ ఇవ్వాలి

■ వరద నష్టం సహా, ప్రభుత్వ ప్రైవేటు ఆస్తుల నష్టంపై సమగ్ర నివేదికను సిద్ధం చేయాలి

■ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..




## ఇద్దరు ఉద్యోగులపై వేటు



■ డెంగ్యూతో విద్యార్థి మృతి..

■ తిర్యాణి మండలంలో విషాదం

■ విధుల పట్ల నిర్లక్ష్యం వైఖరి..

■ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ఐటీడీఏ పీవో

## పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించాలి

**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్, ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వినాయక చవితి ఆదిగా అభివృద్ధి సంక్షేమాలకు అన్ని విఘ్నాలూ తొలగి మనం అభివృద్ధి పథంలో ముందంజ వేయాలని ఆకాంక్షించారు. నిర్విఘ్నంగా అన్ని కార్యాలు నెరవేరాలని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. అలాగే వినాయక మండపాల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. కరెంటు విషయంలో భద్రతా చర్యలు పాటించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించాలని పిలుపునిచ్చారు. మట్టితో చేసిన వినాయకుడిని పూజిస్తే ముక్తి, పర్యావరణానికి శక్తి లభిస్తుందన్నారు.





# ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- ఆస్పత్రికి వచ్చే వారికి మెరుగైన చికిత్స అందించాలి
- అమృత్ 2.0 పనులు వేగవంతం చేయాలి
- విద్యార్థుల ఆర్యోగం పట్ల శ్రద్ధ వహించాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**చెన్నూర్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి పట్టణంలో అమృత్ 2.0లో భాగంగా చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా ఇంటింటికి శుద్ధమైన త్రాగునీటిని అందించడం జరుగుతుందని, అమృత్ 2.0 ద్వారా అన్ని నివాసాలకు నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్‌తో కలిసి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. విద్యరంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు గదులు ఇతర సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో పాడైన ఆర్.ఓ. ప్లాంట్ స్థానంలో క్రొత్తది ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇంటర్మీడియట్ ఎం.పి.సి. విద్యార్థులకు, 10వ తరగతి విద్యార్థులకు స్వయంగా పాఠ్యాంశాలు బోధించారు. విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక ప్రతిమలనే పూజిద్దాం





- పీవోపీ విగ్రహాలు వద్దు. మట్టి గణపతే ముద్దు..
- పర్యావరణాన్ని రక్షించుకుందాం
- మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన కలెక్టర్
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌ని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో టి.ఎన్.జి.ఓ. హౌసింగ్ బోర్డు కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సిద్ధి వినాయక మండలి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నివారణ మండలి ప్రోత్సహించే పర్యావరణహితమైన బంకమట్టి వినాయకుడిని అందించి మట్టి వినాయకుని గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని, కాలుష్యాన్ని నియంత్రించాలని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తూ పర్యావరణం పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వివిధ రసాయనాలు, రంగులు ఉపయోగించి తయారు చేసే గణపతి విగ్రహాల కారణంగా పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని, మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మండలి ప్రతినిధులు గడియారం శ్రీహరి, గుండేటి యోగేశ్వర్, భూముల రామ్మోహన్, సైండ్ల మొండయ్య, పొన్న మల్లయ్య, శ్రీపతి బాబురావు పాల్గొన్నారు.




## విధులు బహిష్కరించిన
# న్యాయవాదులు

**లక్షెట్టిపేట, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని కోర్ట్ ఆవరణలో మంగళవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ ఈసీ మెంబర్ అయినా న్యాయవాది శ్రీకాంత్ పై జరిగిన దాడికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. దాడికి గురైన న్యాయవాదికి సంఘీభావం తెలియజేస్తూ.. లక్షట్టిపేట న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. న్యాయవాది రక్షణ చట్టం కోసం డిమాండ్ చేస్తూ న్యాయవాదుల ఐక్యతను కనపరచి కోర్టు ముందుకు వచ్చి నినాదించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్తన్న, జనరల్ సెక్రటరీ ప్రదీప్ కుమార్, ఉపాధ్యక్షుడు నలిని కాంత్ సీనియర్ న్యాయవాదులు అక్కల శ్రీధర్, రాజేశ్వరరావు, భూమారెడ్డి, కారకూరి సురేందర్, జి పద్మ, గాండ్ల సత్యనారాయణ, నగురు రవీందర్, తిరుపతి స్వామి, రెడ్డి మల్ల ప్రకాశం, సదాశివ, సజని పాల్గొన్నారు.

## న్యాయవాదుల
# విధులు బహిష్కరణ

**మంచిర్యాల, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల బార్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో కోర్టు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. సోమవారం కూకట్‌పల్లి హైదరాబాద్ కోర్టు బార్ అసోసియషన్ ఈసీ నెంబర్ న్యాయవాది తన్నీరు శ్రీకాంత్‌పై ప్రతివాదులు దాడి చేసి తీవ్ర గాయపరిచినందుకు నిరసనగా తెలంగాణ ఫెడ రేషన్, బార్ అసోసియేషన్ పిలుపు మేరకు విధులు బహిష్కరిం చినట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో భుజంగరావు, రంజిత్‌గౌడ్, పులి రాజమల్లు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను నిర్మూలించాలి




**మామడ, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
కష్టపడి చదువుకుంటే ఏ ఉద్యోగమైనా సాధించవచ్చని జిల్లా న్యాయమూర్తి రాధిక అన్నారు. మంగళవారం మండలంలోని పొన్కల్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. గ్రామంలో బాల్య వివాహాలు చేయవద్దని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఏ పనినైనా ఇష్టంగా చేస్తే ప్రతి ఒక్కరి స్థాయి పెరుగుతుందన్నారు. నేను ప్రభుత్వ పాఠశాలల్లో చదివానని, జడ్జి నైతానని కలలో కూడా ఊహించలేదని కష్టపడి చదువుకునే తపన నాలో ఉంది కాబట్టి ఈ స్థాయికి వచ్చానని ఆమె పేర్కొన్నారు. చెడు వ్యసనాలకు బానిస కావద్దని , ప్రతి విషయంలో ప్రణాళిక తయారు చేసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. మన జిల్లాలోని మహిళలు ఉన్నత అధికారులుగా ఉన్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని, మీరు చక్కగా చదువుకొని జిల్లాకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, ఆడపిల్ల భారం కాదని అదృష్టమని భావించి పొన్కల్ గ్రామ ముఖచిత్రాన్ని మార్చాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అరవింద్ కుమార్, ఎంపీడీవో సుశీల్ రెడ్డి, వైద్య అధికారి స్వాతి, సిడిపిఓ నాగలక్ష్మి ,రిటైర్డ్ ఉద్యోగులు ఎంసీ లింగన్న, హనుమంత్ రెడ్డి, గంగారెడ్డి పాల్గొన్నారు.

## మందమర్రిలో తెలంగాణ
# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు

**మందమర్రి, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
మందమర్రిలో ఈనెల 31న తెలంగాణ రాష్ట్ర స్థాయి కుంగ్‌ఫు కరాటే ఛాంపియన్షిప్ పోటీలు జరగనున్నాయి. అసోసియేషన్ అధ్యక్షులు హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి కుందేళ్ళ రవి తెలిపిన వివరాల ప్రకారం, 33 జిల్లాల నుంచి సుమారు 500 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటారు. సింగరేణి జిఎం దేవేందర్ ఈ పోటీలను ప్రారంభించనున్నారు. మంగళవారం మందమర్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

# మాజీ ఎమ్మెల్యే కొడుకు బూతుపురాణం.. ఆడియో వైరల్



**ఆసిఫాబాద్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కొడుకు వంశీ ఓ వ్యక్తిని ఫోన్‌లో దూషించిన ఆడియో సోషల్ మీడియా వైరల్‌గా మారింది. తన తండ్రిని ఆంధ్ర గోబ్యాక్ అంటూ పోస్టు పెట్టిన ఓ వ్యక్తిని "ఏంది రా భాయ్ నువ్వు బాగానే రెచ్చిపో తున్నావు. ఇన్ని రోజులు నేను రంగంలో దిగలేదు. ఇప్పుడు చూపిస్తాను. ఆంధ్ర గోబ్యాక్ అంటూ.. పోస్టులు పెట్టు తావా.. అవుర భాయ్ మేము ఆంధ్రోళ్లమే..! సరే రాభాయ్ ఆంధ్రకు వెళ్లిపోతాం.! కానీ చూపించి పోతాం. నువు కాగజ్‌నగర్‌లోనైతే కనిపించుచూపిస్తా" అంటూ దూషిస్తూ వార్నింగ్ ఇచ్చారు. ఏమైనా ఉంటే పార్టీ పరంగా అనాలి కానీ..! వ్యక్తిగతంగా విమర్శించొద్దని చెప్పారు. ఈ ఆడియో సోషల్ మీడియా వైరల్‌గా మారింది.



## శ్రీశ్రీశ్రీ సద్గురు పూలాజీ బాబా జయంతి
# వేడుకలు ఘనంగా నిర్వహించాలి

■ వివిధ శాఖల అధికారులతో కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే సమన్వయ సమావేశం
■ హాజరైన ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఐటీడీఏ పీవో కుష్బూ గుప్త



**నార్నూర్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
శ్రీశ్రీశ్రీ సద్గురు పూలాజీ బాబా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి లతో కలిసి జైనూర్ మండలం పట్నాపూర్‌లో పూలాజీ బాబా సంస్థాన్ లో నిర్వహించనున్న జయంతి వేడుకలపై అధికారులు, నిర్వహణ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 30న శ్రీశ్రీశ్రీ పూలాజీ బాబా జయంతి వేడుకలను అధికారులు, నిర్వహణ కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు. వేడుకలకు వచ్చే భక్తులకు, ప్రముఖులకు, వాహనాల పార్కింగ్ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని, వాహనాలు ఒకే వరుసలో వెళ్లే విధంగా పోలీస్ శాఖ అధికారులు రూట్ మ్యాప్ తయారు చేసుకోవాలని తెలిపారు. పార్కింగ్ స్థలంలో గుంతలు, రహదారులపై గుంతలు లేకుండా మొరం పోసి మరమ్మత్తు చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించాలని తెలిపారు. నిరంతర విద్యుత్ సౌకర్యం, వీధి దీపాలు అమర్చాలని, జాతరలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారి చేయాలని, పారిశుధ్య నిర్వహణపై అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించాలని తెలిపారు. భక్తులకు త్రాగు నీటి సౌకర్యం, మంచినీటి ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని, ఆసిఫాబాద్, ఉట్నూర్, ఆదిలాబాద్ డిపోల నుండి ఆర్టీసీ బస్సులు నడిపేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. జాతరలో భక్తులు అనారోగ్యానికి గురికాకుండా తగు చర్య లు తీసుకోవడంతో పాటు అత్యవసర వైద్య సేవలు అం దించేందుకు వైద్య సిబ్బందితో కూడిన వైద్య శిబిరాలు నిర్వహించి భక్తులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. భోజన వసతి వద్ద ఎలాంటి గందరగోళ పరిస్థితులు ఏర్పడ కుండా చర్యలు తీసుకోవాలని, ప్రముఖుల కొరకు భారీ కేట్లు ఏర్పాటు చేయాలన్నారు. జయంతి వేడుకలను అధికారులు, నిర్వహణ కమిటీ సభ్యులు సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పులాజీ బాబా తనయుడు కేశవ్ రావు, జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్, సంస్థాన్ అధ్యక్షులు కేశవరావు, విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషరావు, పంచాయతీ అధికారి బిక్షపతి, ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, మిషన్ భగీరథ ఈఈ సిద్ధిక్, ఆసిఫాబాద్ సిఐ వరప్రసాద్, అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



## 8వ రోజుకు చేరిన గిరిజన
# సంఘాల రిలే నిరాహార దీక్ష

**తాండూర్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
తాండూర్ మండలం నర్సాపూర్ గ్రామపంచాయతీకి వెళ్లే దారిలో భీమన్న వాగుపై బ్రిడ్జి నిర్మించడంతో పాటు లచ్చు గూడ వద్ద రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ గిరిజన అనుబంధ సంఘాల నాయకులు తాండూర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపడుతున్న రిలే నిరాహార దీక్ష మంగళవారం ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఈ రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండల ఆదివాసి హక్కుల పోరాట సమితి, తుడుం దెబ్బ మండల కమిటీ నాయకులు సంఘీభావం తెలిపారు. అధికారులకు తమ సమస్యలను తెలిపినప్పటికీ పట్టించుకోకపోవడంతోనే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు గిరిజన సంఘాల నాయకులు తెలిపారు. నర్సాపూర్ నుండి బెజ్జాల వరకు రోడ్డు పనులను అటవీశాఖ అధికారులు ఆపడం జరిగిందని, అనుమతులు వచ్చేవరకు నిరాహార దీక్షను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా తుడుం దెబ్బ, రాయి సెంటర్, గిరిజన అనుబంధ సంఘాల నాయకులు పెందూరు ధర్ము, సుభాష్, బారికరావు, భాస్కర్, సోనేరావు, బాబురావు, బొజ్జి రావు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా పెన్షన్ల పంపిణీ

■ కుమ్రంభీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే..
■ బిపిఎంలకు మొబైల్స్ అందజేత..



**ఆసిఫాబాద్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం అందజేస్తున్న ఆసరా పెన్షన్ల పంపిణీ పారదర్శకంగా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలసి బ్రాంచ్ పోస్టల్ ఆఫీసర్స్(బిపిఎం) లకు మొబైల్స్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆసరా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మరింత పారదర్శకంగా చేపట్టేందుకు మొబైల్స్ అందజేసిందని తెలిపారు. మొబైల్ లో ప్రత్యేకంగా యాప్ ఉంటుందని పెన్షన్ దారులకు సంబంధించిన పూర్తి సమాచారం ఉంటుందన్నారు. ప్రతినెల పెన్షన్ దారులకు ఐరిస్, వేలిముద్ర ద్వారా పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీఆర్డిఓ దత్తారావు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



# మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

**ఆదిలాబాద్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
వినాయక చవితిని పురస్కరించుకుని మంగళవారం సామాజిక కార్యకర్త మౌనిష్ రెడ్డి జిల్లా కేంద్రంలోని దస్నాపూర్, అంబేడ్కర్ చౌక్ ప్రాంతాల్లో వెయ్యి మంది ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, అందుకు ఇంటింటా మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించాలని కోరారు. కార్యక్రమంలో సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రమోద్ కుమార్ ఖత్రి, గెడాం మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు భారీ నుంచి అతిభారీ వర్షాలు

**ఆదిలాబాద్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
రాగల రెండు రోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా మోస్తరు వర్షాలు కురిసినట్లు వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో కుమరం భీం అసిఫాబాద్, మంచిర్యాల, జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. అలాగే ఉరుములు, మెరుపులు ఈదురుగాలులు గాలివేగం గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో కూడిన వర్షాలు కురుస్తాయని ఈ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని అధికారులు సూచిస్తున్నారు. రైతులు, ప్రజలు వాతావరణ హెచ్చరికలను గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

# యూరియా ఇవ్వడానికి కండిషన్లా

**ఆసిఫాబాద్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
అన్నం పెట్టే అన్నదాతకు యూరియా ఇవ్వడానికి కండిషన్లు పెట్టడమా అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరంజీవి ప్రశ్నించారు.మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగానే రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.రైతులకు సరిపడా ఎరువులను అందించాలన్న ముందస్తు ఆలోచన లేకుండా ప్రభుత్వాలు ఎలా వ్యవహరిస్తాయని ప్రశ్నించారు. రైతులు యూరియా కోసం రోజుల తరబడి పడి కాపులు కాస్తే పంటలు ఎప్పుడు పండిస్తారని ప్రశ్నించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కనువిప్పు కలిగి వెంటనే రైతులకు సరిపడా యూనియన్ అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.



# విజృంభిస్తున్న జ్వరాలు..!

## కిక్కిరిసిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి



**బెల్లంపల్లి, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి జ్వరాలతో విలవిల్లాడుతుంది. బెల్లంపల్లి పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో అనేకమంది జ్వరాలతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. ప్రాథమిక చికిత్స కేంద్రాల వద్ద జ్వర పీడితుల తాకిడి అధికంగా ఉంది. బెల్లంపల్లి 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మంగళవారం జ్వర పీడితులతో కిక్కిరిసి పోయింది. మంగళవారం ఒక్కరోజే ఈ ఆసుపత్రికి 600కుపైగా రోగులు చికిత్స కోసం రాగా అందులో 400 మందికి పైగా జ్వరం సోకిన వారే ఉండడం గమనార్హం. 200కుపైగా జ్వర పీడితులు ఈ ప్రాంతీయ ఆసుపత్రిలో అడ్మిట్ అయి చికిత్సలు పొందుతున్నారు. చాలీచాలని వైద్యులు, సిబ్బంది ఉన్నప్పటికీ ఈ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందుతున్నాయని జ్వర పీడితులు తెలిపారు. జ్వర పిడుతుల్లో చిన్నారులు కూడా ఉన్నారు. వాతావరణంలో మార్పురావడంతో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. ఏరియా ఆసు పత్రిలో 100 బెడ్లు మాత్రమే ఉన్నప్పటికీ 136 మందిని ఇన్ పేషెంట్లుగా చేర్చుకొని అత్యవసర వైద్య చికిత్సలను అందిస్తు న్నట్లు ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవి కుమార్ తెలిపారు.

# గణేశ్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి




**చింతలమానేపల్లి, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

గణేశ్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్సై నరేష్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ ఆవరణలో మంగళవారం వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతిధులు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవడంతో పాటు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, ప్రతి వినాయక మండలి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిమజ్జన సమయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలకు అనుమతి లేదన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దౌలత్, ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి, కార్యదర్శులు, ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు.

**బెజ్జూరు :** గణేశ్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని తహసీల్దార్ రామ్మోహన్, సీఐ సంతోష్‌లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, ముస్తి శాంతి కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, ఎంపీఓ గౌరి శంకర్, ఎస్సై సర్తాజ్ పాషా పాల్గొన్నారు.

**పెంచికలపేట :** గణేశ్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని సీఐ కుమారస్వామి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీసు స్టేషన్‌లో ఉత్సవ కమిటీ, మాజీ ప్రజాప్రతినిధులు, యువకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎస్సై అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కౌటాల :** గణపతి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని సీఐ సంతోష్‌కుమార్, ఎస్సై విజయ్‌లు అన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.

**సిర్పూర్(యు) :** గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై రామకృష్ణ కోరారు. మండల కేంద్రంలో నిర్వహించిన శాంతి కమిటి సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎంపీడీవో క్రిష్ణారావ్, తహసీల్దార్ ప్రహ్లాద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగ్వంత్‌రావ్, గ్రామ పటేల్ ఆత్రం ఆనంద్‌రావ్, కమిటీ సభ్యులు అనిల్, అక్తర్, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## వికాసం పాఠశాల
# దివ్యాంగులకు వరం

**ఉట్నూర్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

వికాసం పాఠశాల ఉమ్మడి జిల్లాలోని దివ్యంగ విద్యార్థులకు వరం లాంటిదని అంతర్జాతీయ పార బ్యాట్మెంటర్ క్రీడాకారుడు, బ్యాట్మెంటర్ కోచ్ ఆర్ కబీర్ దాస్ అన్నారు. మంగళవారం ఉట్నూర్‌లోని వికాసం పాఠశాలను సందర్శించారు. దివ్యంగా విద్యార్థులతో కలసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యంగా విద్యార్థులను క్రీడల్లో శిక్షణ అందించి ప్రోత్సహిస్తే పార ఒలంపిక్స్ స్థాయి వరకు సులభంగా ఎదుగుతారన్నారు. అందుకు తెలంగాణకు చెందిన దీప్తి జీవన్ జియో నిదర్శనమన్నారు. పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పాఠశాల కోచ్‌లతో శిక్షణ ఇప్పించాలని, ఈ స్కూల్‌కు తన వంతుగా సహాయ, సహకారాలు అందిస్తున్నారు. ఆయనను జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ పార్థ సారథి, డీసీవైసీ శ్రీనివాస్, హెచ్ఎం వికాస్, పీడీ జలపతి, కోచ్అశోక్, విద్యార్థులు ఉన్నారు.



# 11 రోజులు గణపతి మాలధారణ దీక్ష



**ఆదిలాబాద్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

వినాయక చవితిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న వినాయక మందిరంలో పలువురు భక్తులు గణపతి మాలధారణ దీక్ష చేపట్టారు. వీరికి వేద పండితులు ఫణతుల మేఘ రాజ శర్మ, ఓం ప్రకాష్ మాలలు వేసి మంత్రాలు ఉపదేశించారు. ఈ దీక్ష 11 రోజులపాటు కొనసాగుతుందన్నారు. ఇప్పటివరకు 150 మందికి పైగా భక్తులు గణపతి మాల ధారణ దీక్ష తీసుకున్నారని వివరించారు.

# పేదలకు ఇంటి స్థలాలతో పాటు ఇండ్లు నిర్మించివ్వాలి



**జన్నారం, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలోని జన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 72,73, 74లో గల మూడు ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమిలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతావత్ రాందాస్ నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని జన్నారం గ్రామపంచాయతీకి చెందిన ఇల్లులేని నిరుపేదలతో కలిసి స్థానిక బస్టాండ్ నుంచి తహీసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. అనంతరం తాసిల్దార్ కు వినతి పత్రం అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ దున్నేవాడికే భూమి ఇవ్వాలన్నారు. ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వెంటనే వారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేకుంటే గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం మంచిర్యాల జిల్లా కార్యదర్శి, దారింగుల ఎల్లయ్య, జిల్లా సహాయక కార్యదర్శి బోద కిషన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎనుముల నరసయ్య, జిల్లా నాయకులు సున్నం రాజమౌళి దేవరకొండ సంధ్య, మోతే పురుషోత్తం కురిసింగ ఆనంద్ కట్టేకోల శాంతవ్వ, మహిళలు పాల్గొన్నారు.



## నెన్నెల మండలంలో సంపూర్ణ
# అక్షరాస్యతను సాధించాలి

**నెన్నెల, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

సంపూర్ణ అక్షరాస్యత మండలంగా నెన్నెల మండలం ఉండాలని ఎంపీడీవో మహ్మద్ అబ్దుల్ హై కోరారు. మంగళవారం నెన్నెల జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో మండల స్థాయి ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి విద్యావంతుడు తనవంతుగా కనీసం ఇద్దరు నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దాలన్నారు. అందరు సహకరిస్తేనే ఇది సాధ్యం అవుతుందన్నారు. గ్రామాల వారీగా ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఉల్లాస్ మండల స్థాయి శిక్షణలో ఉపాధ్యాయులు, ఐకేపీ, సీఆర్పీ, ఏమార్పి లు పట్టుదలతో కృషి చేయాలన్నారు. మండలంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని సూచించారు. డిజిటల్ అక్షరాస్యత కూడా సాధించాలని ప్రతి ఒక్కరూ ఉల్లాసంగా ఈ ప్రోగ్రాంని జిపిలలో నిర్వహించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంఈవో చంద్రశేఖర్ రెడ్డి, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు మధుమోహన్, ఏపీఎం త్రయంబక్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామాల సీఏలు, సిఆర్పిలు పాల్గొన్నారు.

## విక్రమ్ రావుకు మద్దతుగా
# ఎమ్మెల్యే వినోద్ బైక్ ర్యాలీ

**కాసిపేట, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

కాసిపేట మండలం దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీలో జరగబోయే గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికల్లో భాగంగా మంగళవారం లోకల్ ఓరియంట్ సిమెంట్ ఎంప్లాయ్మెంట్ వర్కర్స్ యూనియన్ (పెద్దపులి గుర్తు) పై పోటీ చేస్తున్న విక్రమ్ రావుకు మద్దతుగా బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ బైక్ ర్యాలీ చేపట్టారు. దేవాపూర్ క్వార్టర్స్ నుండి సిమెంట్ కంపెనీ వరకు కార్మికులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి విక్రమ్‌రావుకు మద్దతుగా ర్యాలీ చేపట్టారు. కార్మికుల శ్రేయస్సు కోసం పాటుపడే విక్రమ్ రావుకు ఓటు వేసి గెలిపించాలన్నారు.



# మహిళలకు స్వయం ఉపాధి శిక్షణలు అందించాలి

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

మహిళలు విభిన్న రంగాల్లో స్వయం ఉపాధి పొందేలా శిక్షణలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సారంగాపూర్ మండలం చించోలి సమీపంలోని మహిళా ప్రాంగణంలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు ప్రాంగణంలో సర్పంచ్‌లు, పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు, మహిళా సంఘాలు, కిశోర బాలికలు తదితరులకు అనేక శిక్షణా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయని, అలాగే పీఎం విశ్వకర్మ పథకం కింద బ్యూటీషియన్, కంప్యూటర్, కుట్టు రంగాల్లో శిక్షణలు పూర్తయ్యాయని మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ విజయలక్ష్మి వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్వయం ఉపాధి కల్పించేలా మహిళలకు కుట్టుమిషన్, అల్లికలు, టైలరింగ్, బ్యూటీ పార్లర్, పేపర్ బ్యాగ్ తయారీ, ఎంబ్రాయిడరీ, పెయింటింగ్ వంటి రంగాల్లో శిక్షణలు ఇవ్వాలని ఆదేశించారు. మండలాల వారీగా ఆసక్తి గల మహిళలను గుర్తించేందుకు ప్రత్యేక సర్వే చేపట్టాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేసి, అధిక సంఖ్యలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు విజయలక్ష్మి, మోహన్ సింగ్, నరసింహారెడ్డి, శంకర్, సిడిపిఓ సరిత, మహిళా ప్రాంగణం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



### రాష్ట్ర హస్త కలల ఛైర్మన్‌ను
## కలిసిన నిర్మల్ నేతలు

**నిర్మల్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్ర హస్తకళల చైర్మన్ సత్యనారాయణ ను మంగళవారం కలిసి నిర్మల్ జిల్లాలో నర్సాపూర్ మండల కేంద్రంలో హస్త కళల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విన్నవించినట్టు సమత సుదర్శన్ తెలిపారు. సమతా ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున కేంద్రం ఏర్పాటు చేస్తే నిరుద్యోగ యువతకు ఉపాధి ఉపాధి దొరుకుతుందని ఆయన విన్నవించినట్టు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుగుణ, శ్రీకాంత్ రెడ్డి ఉన్నారు.

### విద్యార్థులు చదువుపై
## దృష్టి సారించాలి



**కాగజ్‌నగర్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. కాగజ్‌నగర్ నవోదయ విద్యాలయంలో నూతనంగా నిర్మించిన అతి?ధి గృహాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చక్కటి లక్ష్యాలను చిన్నప్పటి నుంచి అలవర్చుకోవాలన్నారు. తద్వార ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు అవకాశాలుంటన్నాయి. ప్రణాళికాబద్ధంగా చదుకోవాలని చెప్పారు. పట్టుదలతో చదివితే గొప్ప భవిష్యత్తు ఉంటుందని సమావేశంలో సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఇన్‌చార్జి డీఈఓ ఉదయ్ బాబు, ప్రిన్సిపాల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కాగజ్‌నగర్ పెద్దవాగును మంగళవారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే పరిశీలించారు. ఈ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచలను సిబ్బందికి వివరించారు. అలాగే పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధూకర్, ఎంపీడీఓ కోట ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**ఆదిలాబాద్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
పెన్ గంగా నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆర్డీవో స్రవంతి స్పష్టం చేశారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల నేపథ్యంలో ఇసుక రవాణాపై అధికారులు ప్రత్యేక దృష్టి సారిం చారు. ఇందులో భాగంగానే ఆర్డీఓ స్రవంతి మంగళవారం జైనథ్, బోరజ్ మండలాల్లోని పలు పెన్‌గంగా నది పరివాహక గ్రామాలలైన కౌఠ, సాంగ్వి, పెండల్వాడా, తర్నం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా తర్నం వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను పట్టుకొని నోటీసులు జారీ చేశారు. బోరజ్ తహసీల్దార్ రాథోడ్ రాజేశ్వరీ పాల్గొన్నారు.



# మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షించుకుందాం

### బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్

**బెల్లంపల్లి, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో దాతలు మరియు సభ్యులు సహకారంతో పర్యావరణ పరిరక్షణ కొరకు బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా వద్ద పర్యావరణ పరిరక్షణ కొరకు భక్తులకు ఉచితంగా 801 మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ గారు పాల్గొని పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రజలు అందరు మట్టి గణపతులు పూజించాలి అని కోరారు ప్రతి సంవత్సరం జనహిత సేవా సమితి వారు మట్టి గణపతులు పంపిణీ చేయడం అభినందనీయం అని జనహిత సేవా సమితి సేవలని అభినందించారు. ఈ



కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ జనహిత సేవా సమితి ఆవిర్భావం నుండి తొమ్మిది సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ కొరకు దాతల సహకారం తో మట్టి గణపతులు పంపిణీ చేస్తున్నామని దాతల సహకారంతో ఈ రోజు 801 మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేయడం జరిగిందని పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రజలు రసాయనాలతో కూడిన విగ్రహాలు కాకుండా మట్టి గణపతులు పూజించి పర్యావరణ పరిరక్షణ కొరకు సహకరించాలని కోరారు. పర్యావరణహితం కోసం ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. మట్టి గణపతులు పంపిణీ కార్యక్రమం కొరకు సహకారం అందించిన దాతలకి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 1 టౌన్ సిఐ శ్రీనివాస రావు, ఫారెస్టు బీట్ ఆఫీసర్ శంకర్ రాథోడ్, మాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగు, జనహిత సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన
## ఎమ్మెల్యే రామారావు పటేల్



**కుభీర్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామారావు పటేల్ మంగళవారం కుభీర్ మండల కేంద్రంలోని వర్ని గ్రామానికి చెందిన తమ్మల సాయవ్వ, దశరథ్, కుప్టి గ్రామానికి చెందిన ఏకొండ కృష్ణయ్య రాజలింగులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య సమస్యలు, అత్యవసర వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్కనే నిలుస్తుందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఇప్పటివరకు వందలాది మంది పేద కుటుంబాలు లబ్ధి పొందిన విషయాన్ని గుర్తు చేశారు. అవసరమైన పత్రాలను సమర్పిస్తే ప్రతి అర్హుడికి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

### గణేష్ మండళ్ల నిర్వాహకులు
## నిబంధనలు పాటించాలి

**బెల్లంపల్లి, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన గణేష్ మండళ్ళ వద్ద నిర్వాహకులు నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ కోరారు. మంగళవారం బెల్లంపల్లి మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన మండపాల ఇన్చార్జిలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వినాయక చవితి పండుగ నుండి నిమజ్జనం వేడుకలు పూర్తయ్యే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇతరులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసులు దృష్టికి తీసు కురావాలని ఆయన కోరారు.






### పారదర్శకంగాత
## పెన్షన్లు పంపిణీ చేయాలి
### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తపాలా శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో పంపిణీ చేసే చేయూత పింఛన్లను ముఖ గుర్తింపు ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య లతో కలిసి తపాలా శాఖ పోస్ట్ మాస్టర్‌లకు నూతన మొబైల్స్, 143 మంత్ర ఎల్ 1 డివైస్‌లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో తపాలా శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేసే చేయూత పింఛన్లను ముఖ గుర్తింపు ద్వారా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో పింఛన్లు పంపిణీ చేయు తపాలా శాఖ పోస్ట్ మాస్టర్ లకు మొబైల్స్, అనుబంధ పరికరాలను అందించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి అంజయ్య, డి.పి.ఎం. అన్నాజీ, ఎ.పి.ఎం. రాజ్ కుమార్, తెలంగాణ ఆన్ లైన్ జిల్లా సమన్వయ కర్తలు మహేష్, నరేష్ పాల్గొన్నారు.

# వరద నష్టం అంచనాలు సిద్ధం చేయండి

**వివిధ శాఖల అధికారులకు నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశం**




**నిర్మల్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల పంటలు, రహదారులు, భవనాలకు అధిక నష్టం వాటిల్లిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో శాఖల వారీగా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. వ్యవసాయం, విద్య, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, నీటిపారుదల శాఖలకు సంబంధించిన వరద నష్టం, సర్వే తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల జరిగిన నష్టంపై ప్రతి శాఖ క్షేత్ర స్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించి అంచనాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ నెల 29 లోపు సర్వే పూర్తి చేసి నివేదికను అందజేయాలని, అలాగే సంబంధిత శాఖల హెచ్‌వోడీలకు కూడా నివేదికలు పంపాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, మత్స్య శాఖ అధికారి రాజ నర్సయ్య, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీ, నీటిపారుదల ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### కేటీఆర్‌ను కలిసిన
## ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**బోథ్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కలిశారు. ఎర్రవల్లిలోని బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నివాసంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ భూక్యా జాన్సన్ నాయక్‌తో కలిసి కేటిఆర్‌ను కలిసి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఎన్నికలపై నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులపై చర్చించారు. కేటీఆర్ ఎమ్మెల్యేకు సూచనలు చేశారు.





# గణేష్ ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు

- 600 మంది పోలీసులతో బందోబస్తు
- 400 సీసీ కెమెరాలతో నిరంతర నిఘా
- ప్రతి గణపతి మండపానికి జియో ట్యాగ్
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో నేటి నుంచి 11 రోజుల పాటు నిర్వహించనున్న వినాయక నవరాత్రి ఉత్సవాలకు జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తి సంసిద్ధంగా ఉందని, నవరాత్రి ఉత్సవాలకు పటిష్టమైన పోలీసు బందోబస్తును జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ప్రజలందరూ కలిసిమెలిసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రానున్న పండగలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. మంగళవారం పోలీ సు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీసు అధికారులకు ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలందరూ, గణపతి మండప సభ్యు లు, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీసుల ద్వారా తెలియజేసిన సూచనలను తప్పకుండా పాటించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 600 మంది పోలీసు సిబ్బందితో గణపతి నవరాత్రి ఉత్సవాలకు బందోబస్తు, 400 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా 24 గంటలు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని నిమజ్జనం ప్రదేశాలలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి మొదటి రోజు నుండే బందోబస్తు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. పలు సమస్యాత్మక ప్రాంతాలలో శాశ్వతంగా 11 రోజుల పాటు పికెట్స్ ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రధానమైన పట్టణాలలో క్లస్టర్లు, సెకార్లుగా విభజించి బందోబస్తు పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఆదిలాబాద్ వన్ టౌన్, టూ టౌన్, మావల పోలీస్ స్టేషన్ల పరిధిలో 11 సెక్టార్లుగా విభజించి బందోబస్తును రూపొందించినట్లు తెలిపారు. ఈ 11 సెక్టార్లలో ఉన్న ప్రాంతాలలోని గణపతి మండపాలను సిబ్బంది రెండు గ్రూపులుగా మూడు షిఫ్టుల్లో గస్తీ నిర్వహిస్తూ పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ప్రతి సెక్టార్‌కి రిజర్వ్, ఎస్ఐ స్థాయి అధికారిని పర్యవేక్షించడానికి నియమించడం జరిగిందని తెలిపారు. మొత్తం ప్రాంతాన్ని నాలు గు క్లస్టర్లుగా విభజించి ఒక క్లస్టర్ కి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారిని నియమించి బందోబస్తును నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సోషల్ మీడియాలో ఎలాంటి అసత్య ప్రచారాలు జరగకుండా సోషల్ మీడియా బృందం పర్యవేక్షిస్తుందని, ప్రజలను రెచ్చగొట్టేటువంటి అసత్యాలను ప్రచారం చేసిన వారిపై, వాట్సాప్ గ్రూపు యజమానులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. డీఎస్పీ జీవన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ శ్రీనివాస్, పట్టణ సిఐలు పాల్గొన్నారు.



## ఓటరు లిస్టులో తాజా
## మాజీ సర్పంచ్ పేరు గల్లంతు

**ఇచ్చోడ, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

ఇచ్చోడ మండలంలోని అడగామ (బి) గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ కదం వనిత మరియు ఆమె భర్త కదం సుభాష్‌ల ఓట్లను వోటర్ లిస్టు నుంచి గల్లంతు చేశారు. వివరాల ప్రకారం అడగామా బి గ్రామపంచాయతీ కేంద్రంలోని పోలింగ్ స్టేషన్ 140 లో ఉన్న ఆ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కదం వనిత మరియు ఆమె భర్త కధం సుభాషు ల ఓట్లను ఇచ్చోడ మండల కేంద్రంలోని పోలింగ్ స్టేషన్ ఒక వంద137 కు మార్చారు. వచ్చే ఎన్నికల్లో తమను పోటీ చేయనీయకుండా తమ ఓట్లను ఎవరు నకిలీ ధ్రువ పత్రాలు సృష్టించి మార్చేశారని సర్పంచ్ దంపతులు ఆరోపించారు. ఇతర జిల్లాల్లో ఉంటున్న వారి పేర్ల మీద తమ పేర్లను మార్ఫింగ్ చేసి నకిలీ ద్రో పత్రాలు సృష్టించి స్థానిక తహసిల్దార్ పేరును కూడా ఫోర్జరీ చేసి ఫామ్ నెంబర్ 8లో తమ పేర్ల మీద దరఖాస్తు చేసి అడగమ బి నుండి ఇచ్చోడకు తమ పేర్లను మార్చినట్లు వారు ఆరోపించారు. తమ ప్రమేయం లేకుండా తమ ఓట్లను ఓటర్ లిస్టు నుంచి గల్లంత చేసిన వారిని గుర్తించి వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసీల్దార్, కలెక్టర్, ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసినట్లు సర్పంచ్ దంపతులు తెలిపారు. కావాలనే తమ పేర్లను ఓటర్ లిస్ట్ నుంచి గల్లంతు చేశారన్నారు.

## పీఏసీఎస్ ఎదుట బీఆర్ఎస్ నాయకుల ధర్నా

**నార్నూర్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

నార్నూర్ మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో జడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎరువుల కోసం గోస పెట్టడం సిగ్గుచేటన్నారు. అన్నం పెట్టే రైతన్నను గోస పెట్టడం ఎంత వరకు సమాజసమని ప్రశ్నించారు. సరిపడా ఎరువులు అందించకపోతే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో నార్నూర్ సహకార సంఘం చైర్మన్ ఆడే సురేశ్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ మాజీ చైర్మన్ తోడసం నాగోరావ్, సర్పంచ్‌ల సంఘం మాజీ మండలాధ్యక్షుడు ఉర్వేత రూప్‌దేవ్, మాజీ



వైస్ ఎంపీపీ జాదవ్ చంద్రశేఖర్, జిల్లా నాయకుడు ఉద్దవ్ కాంబ్లే, మాజీ ఎంపీటీసీ రాథోడ్ రమేశ్, నాయకులు రాథోడ్ సుభాష్, సయ్యద్ ఖాశీం, సుల్తాన్‌ఖాన్, హైమద్, ఉన్నారు.

## రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేస్తే చర్యలు తప్పవు




**నిమజ్జన సమయంలో జాగ్రత్తలు పాటించాలి**
**ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్**

**ఉట్నూర్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

సోషల్ మీడియా వేదికగా ఎవరైనా విద్వేషాలు, రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేస్తే చర్యలు తప్పవని ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్ అన్నారు. మంగళవారం సాయంత్రం ఉట్నూర్‌లోని సీఐ కార్యాలయ ఆవరణలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ కాజల్ సింగ్ మాట్లాడుతూ.. పండగలు శాంతి, సామరస్యంగా నిర్వహించుకోవాలన్నారు. నేటి నుండి గణేష్ నవరాత్రి ఉత్సవాల ప్రారంభం అవుతున్న సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని, సోషల్ మీడియాలో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు, వార్తలు, ప్రచారం చేయకూడదని, అందరూ సోదర భావంతో కలిసి పండగలు జరుపుకోవాలని సూచించారు. ప్రతి వినాయక మండలి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిమజ్జన సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఎలాంటి అవాంఛానీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలకు అనుమతి లేద న్నారు. సమావేశంలో సీఐ ప్రసాద్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.




## బోధనోపకారణాల మేళాను
## ప్రారంభించిన సబ్ కలెక్టర్

**బెల్లంపల్లి, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

మండల స్థాయి బోధనోపకరణాల మేళా బెల్లంపల్లి కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. ఈ బోధ నోపకరణాల మేళాను బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ ప్రారంభించి ప్రతి బోధనో పకరణాలను పరిశీలించి ఉపాధ్యాయుల సృజనాత్మకతను అభినందించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి యాదయ్య, సెక్టోరియల్ ఆఫీసర్ ఏ.సత్యనారాయణమూర్తి,కే. చౌదరి జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగ కార్యదర్శి పి. మహేశ్వర్ రెడ్డి, మండల విద్యాధికారి జే.పోచయ్య, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ జి. రఘుబాబు, జె.దామోదర్ హాజరై ప్రదర్శనలను పరిశీలించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ మాట్లాడుతూ ఇలాంటి బోధనోపకరణాలు విద్యార్థుల్లో అభ్యాసనం పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయని అన్నారు. విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఎంతగానో దోహదపడతాయని ప్రతి పాఠశాలలో బోధనోపకరణాల వాడకాన్ని ప్రోత్సహించాలని,బోధనోపకరణాలు విద్యార్థి కేంద్రీకృత బోధనలో కీలకపాత్ర పోశిస్తాయన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రతి పాఠశాలలో బోధనోపకరణాలను వినియోగించి సులభతరంగా అర్థమయ్యేలా బోధించాలనినన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**పెంచికల్‌పేట్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

పెంచికల్‌పేట్ మండలం ఎర్రగుంట గ్రామానికి చెందిన ఆత్రం పోషన్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో, ఎమ్మెల్సీ దండే విటల్ ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక నాయకులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, రూ.6,000 ఆర్థిక సహాయం, బియ్యంఅందజేశారు. కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్సీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## ఈజీఎస్ సిబ్బందిపై డీఆర్డీవో ఆగ్రహం

**ముథోల్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రమైన ముదోల్ లోని మండల అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం ఉపాధి హామీ, ఐకేపీ సిబ్బందికి ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో డీఆర్డిఓ విజయలక్ష్మి మాట్లాడారు. నిర్దిష్ట సమయంలో పనులు పూర్తి కావడం లేదని సిబ్బందిపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్దిష్ట సమయంలో పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. మండలంలోని గ్రామ పంచాయతీల వారీగా ఉపాధి హామీ ఫిల్డ్ అసిస్టెంట్లకు, టెక్నికల్ అసిస్టెంట్లకు, ఐకేపీ సీసీలకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. టార్గెట్ ప్రకారం పనులు పూర్తి చేయడం లేదని అసహన వ్యక్తం చేశారు. గ్రామాలలో ఫామ్ పండ్, పశువుల షెడ్లు, ఇంకుడు గుంతలు కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, నాడెం కాంపోస్టులు, ప్లాంటేషన్, అజోలా ఇంటిగ్రేటెడ్ వ్యవసాయం తదితర వాటిని ప్రతిఫీల్డ్ అసిస్టెంట్ కు క్షుణ్ణంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎవరు కూడా పూర్తిస్థాయిలో నిర్దిష్ట సమయంలో పూరి చేయట్లేదని పేర్కొన్నారు. ఇకనుంచి అయినా పద్ధతి మార్చుకొని నిర్లక్ష్యం వీడి నిబద్ధతతో పని చేయాలని సూచించారు. ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామంలో అవగాహన కల్పించి రైతులకు వాటి ఉపయోగం తెలియజేసి వాటిని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఐకెపి సీసీలు ఉపాధి సిబ్బంది సమన్వయంతో సంబంధిత పనులను టార్గెట్ ప్రకారం పూర్తి చేయాలన్నారు. వారం రోజులలో పురోగతి కనిపించాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా సలహాలు సూచనలు ఇచ్చారు. పని జరిగిన వెంటనే బిల్లులు ఆగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివకుమార్, ఏపీఓ శిరీష రెడ్డి, ఏపీఎం గురుచరణ్, సీసీలు సూర్యకాంత్, గోదావరి, వందేమాతరం, పోశెట్టి, టీఏలు భాస్కర్ రెడ్డి, యోగేష్, శ్రీలక్ష్మి, ఫీల్డ్‌అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.



# ప్రకృతి గణేశుడు..



- మట్టి విగ్రహాలే హాయి.. నన్ను కలుషితం చేయకండి
- సిలికాన్‌తో నాకు, మీకు అనారోగ్యమే...
- ఆదేశాలు పాటించాలని భక్త కోటికి విఘ్నేశ్వరుడి ఆజ్ఞ

గణపతి అంటే సిద్ధి, బుద్ధి సమేతుడై వెలిగినవాడు.. అదే తరహాలో సర్వ జనులు మంచి పనులు చేసి ఉత్తములుగా ఉండాలనే కోరిక విఘ్నేశ్వరుడికి ఉంటుంది.. తన కోసం భక్తులు చేసే పూజలు సకల జన కోటికి సుఖ, సంతోషాలను అందించాలనే తాపత్రయం గణేషుడికి ఉంటుంది.. తన చేష్టలు, భక్తులతో నవరాత్రులు పూజలు అందుకుని సంతోషపడే గణపతికి ఈసారి ఓ కోరిక కలిగింది.. ఏటా విగ్రహాల సంఖ్య పెరుగుతోంది.. పూజలు పెరుగుతున్నాయి.. భక్తులూ పెరిగిపోతున్నారు. ఆ సంతోషం రెట్టింపు అవుతున్నా... అదే స్థాయిలో బాధ కలుగుతోందని తన మూషిక మిత్రుడితో వాపోతున్నారు.. ఈ చవితి నాడు విగ్రహాలు పెట్టే భక్తులకు కొన్ని ఆజ్ఞలను జారీ చేశారు.

## భక్త కోటికి దీవెనలు..

నవరాత్రుల్లో భారీ ఎత్తున పూజలు చేసి.. బొజ్జనిండా ఉండ్రాళ్లతో నింపేస్తున్నారు. కానీ ఇటీవల నాకు కొన్ని అనారోగ్య సమస్యలు వస్తున్నాయి.. ఎంతగా ఆలోచించినా ఇంతవరకు తెలియలేదు.. చివరికి నా మూషిక మిత్రుడు చెబితే విషయం అర్థమైంది. ప్రతీ చవితి నాడు ప్రతిష్టించే విగ్రహాలు, రంగుల చూసి మురిసిపోతున్నా... మీ భక్తితో వాటితో వచ్చే ఇబ్బం దులను పట్టించుకోలేదు.. కానీ విషయం పూర్తిగా తెలుసుకున్న తర్వాత మీకు చెప్పక పోతే బాగుం డదని నిర్ణయించా... ఈ వినాయక చవితినాడు నా భక్తులంతా నేను చెప్పే ప్రతీ మాటను సావధానంగా వినండి... ఆచరించండి.. కేవలం పూజావిధానం బాగా ఆచరించి సంతృప్తి పడితే చాలదు.. నా ఆరోగ్యం కాపాడితే మీ ఆరోగ్యానికి పూచీకత్తు నేనే ఇస్తా.

## ఇవి గుర్తుంచుకోండి..!!

◆ పెద్ద విగ్రహాలు పెట్టి సంతోషపడొద్దు.. వాటితో వచ్చే అనర్థాలు చూచండి.. రసాయనాలతో మీరు పెట్టే ప్రసాదం సరిగ్గా తినలేక పోతున్నా... ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌లో ఉండే సిలికాన్, జింక్ లాంటి పదార్థాలు కంటికి, ఒంటికి కీడు చేస్తున్నాయి..

◆ పెద్ద విగ్రహాలను వాగులు, చెరువుల్లో వేయడంతో నీళ్లు కలుషితం అవుతున్నాయి. ఆ నీటిని తాగిన ప్రజలు, జంతువుల ప్రాణాలకు హాని కలుగుతోంది..

◆ శాస్త్రోక్తంగా ఎంత పెద్ద విగ్రహం పెడితే అంత నైవేద్యం పెట్టాలి... ఈ విషయాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదు.. అంతే కాదు.. నిమజ్జన సమయంలో మద్యం తాగు తున్నారు. నన్ను, ప్రజలను కష్టపెడుతున్నారు.

◆ వాయు, జల కాలుష్యం బారిన పడకుండా మట్టితో నా విగ్రహాలు పెడితే నాకెంతో సంతోషం...

- మీ వినాయకుడు

# ఘన సేవలందుకో.. గణనాథా..



- వైవిధ్య రూపాల్లో ప్రతిమలు
- మట్టి వినాయకుడికి పెరుగుతున్న ప్రాధాన్యత
- పట్టణాలు, పల్లెల్లో వినాయకుల సందడి
- పూజలకు సర్వం సిద్ధం..

విఘ్నేశ్వరాయ వరదాయ సురప్రియాయ లంబో దరాయ గణనాథాయ నమో నమస్తే అంటూ తమ విఘ్నాలను తొలగించమని సకల జనులకు ఆది దేవుడు గణపయ్యను వేడుకుంటూ నేటి నుంచి వాడవాడలో రంగు రంగుల విద్యుత్ దీపాల మధ్యన భారీ మండపాలను నిర్మించి తొమ్మిది రోజుల పాటు విఘ్నేశ్వరుడికి వివిధ రూపాల్లో పూజలను నైవేద్యాలను సమర్పించి నిత్యం తమ భక్తిని చాటుకుంటూ చివర తొమ్మిదవ రోజు సమీప చెరువుల, నదుల్లో నిమజ్జనం చేయడం ఆన వాయితీగా వస్తుంది. ఆ ఆనవాయితీనే హిందూ సంప్రాదాయ బద్ధంగా పలు సంఘాల నాయకులు ప్రతి యేట కన్నుల పండుగగా నిర్వహించడం జరుగుతుంది. ఋతు ధర్మాన్ని అనుసరించి జరు పుకునే పండుగలలో అతి ముఖ్యమైనటువంటి పండుగ వినాయక చవితి యేట వర్ష ఋతువు చివరిలో బాద్ర పద శుద్ద చవితి నాడు ఈ పండు గను జరుపుకుంటారు. వేసవి తాపం తగ్గి బీటలు వారిన భూమి వర్షపు జల్లులతో ప్రాణశక్తిని పుంజుకోని పచ్చ ధనాన్ని సంతరించుకుంటుంది పుష్పాలు విచ్చి పరిమలం వెదజల్లుతుంది. నదులలో నీరు నిండి జీవన తత్వం అభివృద్ది చెందుతుంది. బుదుడు అదిపతి అయినా అస్త వినాయకుని జన్మ నక్షత్రం బుదునికి ఆకు పచ్చ నిదంటే ఇష్టం. అందుకే వినాయకునికి కూడ గడ్డి జాతి మొక్కలంటే మహ ఇష్టమనే చరిత్ర ఉండడంతో ఆయనను వినాయక చవితితో మొదలు గరికతో వివిధ రకాల ఆకులతో పూజలు నిర్వ హిస్తారు. గణేష పూజకు ఒండ్రు మట్టితో చేసిన వినాయకుడినే ప్రతిష్టాపన చేయాలని ఓ కథ ప్రాచుర్యం ఉంది. బంక మట్టి కోసం నీటిలో దిగి మట్టినీ తీయడం వల్ల పూడిక తీసిన వారిమవుతాం. ప్రకృతి వైద్యులు సైతం సహజ రంగుల వాడకం వల్ల అనేక అనార్థాలు ఉన్నాయని సూచించడంతో మట్టి ప్రతిమలను ప్రతిష్టించేందుకు సిద్ధమవుతున్నారు.



హిందువులు వినాయకుని ప్రతిమను ప్రతిష్టిస్తారు. చెరుకుగడలు, వెలగపండ్లు, సీతాఫలాలు, తులసిమాలలు వేసి దర్బలు, నల్లేరుతీగలు, మామిడాకులు తదితరాలతో నిత్యం పూజలు చేస్తారు. వినాయకచవితిని 3,7,9రోజులపాటు జరుపుకోవడం పరిపాటి, నిత్యం స్వామికి పూజాద్రవ్యాలతో పాటు నైవేద్యాలు సమర్పించి పూజలు నిర్వహిస్తారు. ఇలా చవితి పండుగ సందర్భంగా పూజా, ప్రసాదద్రవ్యాలకు గిరాకీ ఏర్పడుతుంది. ఈ గిరాకీతో మామూలు సమయంలో కంటే పండ్లు, పూల ధరలు భగ్గుమంటున్నాయి. ఈయేడు ధరలు విపరీతంగా పెరిగాయి. గత ఏడాది కంటే 50 నుండి 80 శాతం వరకు ధరలు ఎందుకు పెరగుతున్నాయంటే డీజిల్, గ్యాస్, కరెంటు తదితర ధరలన్నీ పెరిగిన కారణంగానే అని వ్యాపారవర్గాలు పేర్కొంటున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలు పెగడం వల్ల రవాణా భారం విపరీతంగా పెరిగిపోయిందని వారంటున్నారు.

✤ జిల్లేడు: ఓం కపిలాయ నమః -అర్కపత్రం పూజయామి॥
✤ చర్మ వ్యాధులు, సెగ గడ్డలు, కీళ్ల నొప్పులు, చెవిపోటు, కోరింత దగ్గు, దంత శూల, విరేచనాలు, తిమ్మిర్లు బోదకాలు తగ్గించే ఔషధగుణాలున్నాయి..
✤ ఉమ్మెత్త: ఓం హరసూనలేనమః దత్తూర పత్రం పూజయామి॥
✤ సెగ్గడ్డలు, చర్మవ్యాధులు, పేనుకొరుకుడు, శరీర నొప్పులు, శ్వాసకోశ వ్యాధులు, రుతు వ్యాధుల నివారణ గుణాలున్నాయి.
✤ గరిక ఓం గజాననాయనమ: దుర్వాయుగ్మం పూజయామి॥
✤ గాయాలు, చర్మవ్యాధులు, దద్దుర్లు, మంట, ముక్కు, ఉదర సంబంధ వ్యాధుల నివారణకు ఉపయోగపడుతుంది.
✤ వావిలి: ఓం హేరంభాయ నమః గాయాలు, చెవిపోటు, చర్మ వ్యాధులు, మూర్ఛవ్యాధి, ప్రసవం తర్వాత వచ్చే ఇబ్బందులను దూరం చేసే గుణాలున్నాయి.
✤ రావి ఆకు: ఓం వినాయకాయనమః ఆశ్వర్థపత్రం పూజయామి॥
✤ మలబద్దకం, కామెర్లు, వాంతులు, మూత్రవ్యాధులు, జ్వరాలు, నోటి పూత, చర్మ వ్యాధులు నివారించడానికి ఉపయోగపడుతుంది. జీర్ణశక్తి, పెంపొందిస్తుంది.
✤ మరువకం: ఓం ఫాలచంద్రాయనమః -మరువక పత్రం పూజయామి॥
- జీర్ణశక్తి, ఆకలి పెంపొందించడానికి, జుట్టురాలడం, చర్మవ్యాధులు తగ్గించేందుకు ఉపయోగపడుతుంది.
7) దేవ కాంచనం: ఓం సురాగ్రజాయనమః గండకీ పత్రం పూజయామి॥
- మూర్ఛవ్యాధి, కఫం, పొట్ట సంబంధ వ్యాధులు, నులిపురుగుల నివారణకు ఉపయోగపడుతుంది. ఆకులను ఆహారంగా కూడా ఉపయోగిస్తారు.
8) జాజిఆకు: ఓం శూర్పకర్ణాయ నమః జాజీపత్రం పూజయామి॥
- వాత నొప్పులు, జీర్ణాశయం వ్యాధులు, మలాశయం వ్యాధులు, నోటి పూత, దుర్వాసన, కామెర్లు, చర్చ వ్యాధులు తగ్గించడానికి వాడుతారు.
9) ఉత్తరేణి: ఓం గుహాగ్రజాయనమః - ఆపామార్గం పత్రం పూజయామి॥
- దంతవధానానికి, పిప్పి పన్ను, చెవిపోటు, రక్తంకారడం, అర్శమొలలు, గడ్డలు, అతి ఆకలి, జ్వరం తగ్గించడానికి ఉపకరిస్తుంది.
✤ దానిమ్మ: ఓం పటవేనమః - దాడిమీపత్రం పూజయామి॥
✤ విరేచనాలు, అతిసారం, దగ్గు, కామెర్లు, తగ్గించడానికి ఉపయోగకరం.
✤ తులసి: ఓంగజకర్ణాయనమః - తులసీపత్రం పూజయామి॥
✤ దగ్గు, జలుబు, జ్వరం, చెవిపోటు, పన్నునొప్పి, తగ్గించడానికి ఉపకరిస్తుంది. వ్యాధి నిరోధకశక్తి ఉపయోగపడుతుంది.
✤ మామిడాకు: ఓం ఏకదంతాయనమః చూతపత్రం పూజయామి॥
✤ రక్త విరేచనాలు, చర్మవ్యాధులు, ఇంట్లోని క్రిమికీటకాల నివారణకు ఉపయోగం.
✤ విష్ణుకాంత: ఓం భిన్న దంతాయనమః విష్ణుక్రాంతపత్రం పూజయామి॥
- జ్వరం, కఫం, పడిశం, దగ్గు, ఉబ్బసం తగ్గించడానికి వాడతారు.
✤ గన్నేరు: ఓం వికటాయనమః కరవీరపత్రం పూజయామి॥
✤ కణుతులు, తేలుకాటు, విషకీటకాల కాటు, దురద, నియంత్రణకు ప్రయోజనకారి.
✤ తెల్లమద్ది: ఓం సురసేవితాయనమః అర్జునపత్రం పూజయామి॥
- కీళ్లనొప్పులు, గుండె జబ్బుల నివారణకు ఉపయోగపడుతుంది.
✤ మాచి: ఓం సుముఖాయనమ: మాచీపత్రం పూజయామి॥
✤ దద్దుర్లు, తలనొప్పి, వాతం నొప్పులు, వ్యాధులను నయం చేసే గుణాలున్నాయి..
✤ వాకుడాకు: ఓం గణాధిపాయనమః బృహతీపత్రం పూజయామి॥
- దగ్గు, జలుబు, జ్వరం, అజీర్ణం, నేత్ర, మూత్ర వ్యాధులకు ఉపయోగకారి.
✤ మారేడు: ఓం ఉమాపుత్రాయనమః బిల్వపత్రం పూజయామి॥
విరేచనాలు, జ్వరం, మధుమేహం, కామెర్లు, నేత్రవ్యాధులు తగ్గించే గుణాలున్నాయి.
✤ రేగు: ఓం లంబోదరాయనమ: - బదరీపత్రం పూజయామి॥
- జీర్ణకోశ, చిన్న పిల్లల వ్యాధుల నివారణకు, రోగ నిరోధకశక్తి పెంచే గుణాలున్నాయి.
✤ దేవదారు: ఓం సర్వేశ్వరాయనమః దేవదారుపత్రం పూజయామి॥
అజీర్తి వ్యాధులు, కంటి సంబంధ బాధలను తగ్గించే గుణాలున్నాయి.
✤ జమ్మి ఆకు: ఓం ఇభవక్త్రాయనమః శమీపత్రం పూజయామి॥
- కఫం, కుష్ఠువ్యాధి, దంతవ్యాధులు నివారించడానికి ఎంతో ప్రయోజనకారి.

-ప్రభాత సమాచారం, ఆదిలాబాద్

# కార్మిక హక్కుల కోసం పోరాడే వ్యక్తిని గెలిపించాలి

**బెల్లంపల్లి, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

కార్మిక హక్కుల కోసం పోరాడే వ్యక్తినే గెలిపించాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. మంగళవారం కాసిపేట మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీలో లోకల్ ఓరియంట్ సిమెంట్ ఎంప్లాయ్మెంట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్ లో మాట్లాడారు. కాకా కుటుంబం 70 ఏళ్లుగా కార్మికుల పక్షాన నిలబడిన విషయాన్ని గుర్తు చేశారు. 250 ఐడిపీఎల్ సాధించేందుకు కార్మిక రంగంలో 49 రోజుల సమ్మె చేసిన ఘనత కాక కుటుంబానికి దక్కిందన్నారు. తన తండ్రి, తాను, తన సోదరుడు కార్మిక మంత్రిగా పనిచేసిన అనుభవం ఉందని చెప్పారు. ప్రస్తుతం ఓరియంట్ సిమెంట్ కంపెనీ ని నిర్వహిస్తున్న ఆదాని కంపెనీతో మాట్లాడాలంటే ఎవరికైనా గుండె ధైర్యం కావాలని అన్నారు. తాము మద్దతిస్తున్న పెద్దపులి గుర్తు అభ్యర్థి విక్రమ్ రావు ను గెలిపించాలని కార్మికులను కోరారు. విక్రమ్ రావును గెలిపిస్తే ఆదాని, ప్రధాని మోదీ లాంటి వాళ్లని ఒప్పించైనా ఓరియంట్ సిమెంట్ కంపెనీ అభివృద్ధికి తమ వంతు పాటుపడతామని కార్మికులకు చెప్పారు.






## పీఆర్‌టీయూ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**మంచిర్యాల, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా పిఆర్టియు తెలంగాణ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా దరణికోట వేణుగోపాల్, సూరినేని గంగాధర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర క్రమశిక్షణ కమిటి ఉపాధ్యక్షులు వీర శంకర్ ఎన్నికల అధికారిగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిఇబి సెక్రెటరి మహేశ్వర్ రెడ్డి, జైపూర్ ఎమ్ఈఒ బి శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కొత్త సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామకృష్ణ, సంఘర్స్ రాజేశ్వరరావు, సుధీర్ రావు, లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి బొడుపెల్లి శ్రీనివాస్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు, మీడియా సెల్ కన్వీనర్ అడ్డిచర్ల సాగర్, జిల్లా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు కావిరి సాంబయ్య, జి రామ్మోహన్ రావు, పానుగంటి లక్ష్మణ్, 18 మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా, మండల నాయకులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

## పర్మినెంట్ చేయాలని ఓరియంట్ కార్మికుల ధర్నా

**కాసిపేట, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**



మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లోడింగ్ కార్మికులు కంపెనీ గేటు ఎదుట విధులు బహిష్కరించి కార్మికులు ధర్నాకు దిగారు. ఓరియంట్ సిమెంట్ కంపెనీని అదాని తీసుకున్నప్పటి నుండి వేధింపులు మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు విధానాన్ని తీసివేసి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. వర్క్ క్యాలెండర్ చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గ్రాడ్యుయేట్ అలవెన్స్ ల విషయంలో ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కంపెనీ యాజమాన్యం దిగివచ్చేంత వరకు ఆందోళన చేపడతామన్నారు. ఓరియంట్ సిమెంట్ కంపెనీలో పనిచేస్తున్న పర్మినెంట్ కార్మికుల మాదిరిగానే లోడింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తూ అన్ని రకాల బెనిఫిట్స్ లను కల్పించాలని డిమాండ్ చేశారు.




## నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

### నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల

**నిర్మల్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో నేరాలను నియంత్రించేలా చర్యలు తీసుకోతవాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల పోలీసు అధికారులకు సూచించారు. మంగళవారం ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో జిల్లాలో నేరాల నియంత్రణపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో రోజుకు రోజుకు పెరుగుతున్న నేరల పట్ల ఆందోళన వ్యక్తం చేసిన ఎస్పీ వాటిని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు డిజిటల్ నేరాలు క్రైమ్ నేరాలు ఆర్థిక అసమానతలు పబ్జి గేమ్ గుట్కా మత్తు పదార్థాల నియంత్రణ వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను పోలీసులకు వివరించారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న పుకార్లపై ప్రజలను అప్రపతం చేసి చైతన్యం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఎస్పీ రాకేష్ మీనా అవినాష్ కుమార్ ఉపేందర్ రెడ్డి జిల్లాలోని సిఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులకు నెలకు రూ.6 వేల పెన్షన్ ఇవ్వాలి



**బోథ్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

దివ్యాంగులకు నెలకు రూ. 6 వేలు పెన్షన్ ఇవ్వాలని దివ్యాంగుల సంఘం ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు జక్కుల నారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు దివ్యాంగులతో కలిసి బోథ్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ... గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ గవర్నమెంట్ వస్తే దివ్యాంగులకు రూ.6000 పెన్షన్ ఇస్తానని హామీ ఇచ్చారని ఆ హామీ నిలబెట్టుకోవాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన రూ. 4 వేల పింఛన్ ను రూ 6 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగుల నిరాహార దీక్షలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్, శంకర్, రవి పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన స్థలాల పరిశీలన



**లక్షెట్టిపేట, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని గణేష్ నిమజ్జన స్థలాలైన గోదావరి పరిసరాలను సిఐ రమణ మూర్తి, ఎమ్మార్వో, మున్సిపల్ అధికారులు, ఎస్సై లతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ రమణమూర్తి మాట్లాడుతూ గోదావరిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు.



## వరద నష్టం ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**ఆదిలాబాద్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**



వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలు, వంతెనలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రలతో కలిసి మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.దెబ్బతిన్న రోడ్లను అంచనాలతో తాత్కాలికంగా, శాశ్వతంగా పునరుద్ధరించడం. ఇళ్ళు ముంపునకు శాశ్వత ఇంజనీరింగ్ పరిష్కారం నీట మునిగిన ఇళ్లకు ఇందిరమ్మ ఇండ్లు కోసం ఇంటి స్థలం ప్రతిపాదన అంచనాలతో కూడిన నీటిపారుదల ప్రాజెక్టుల తాత్కాలిక , శాశ్వత మరమ్మతులు పై ఆయా మండలాల్లో నెలకొన్న వర్ష భీభత్సం వల్ల డ్యామేజ్ అయిన వివరాల ను అడిగి తెలుసుకున్నారు. దేహగామలో ముంపు గృహల వారికీ ఇందిరమ్మ ఇల్లు వచ్చి ఉంటే వారికి దేహగాంలో 5 ఎకరాలు, ప్రభుత్వ భూమి లో ఇదిరమ్మ ఇల్లు మంజూరు చేయాలనీ, కొత్తగా కట్టిన బ్రిడ్జ్ దగ్గర రోడ్ గుంతకు గురవుతే అది కాంట్రాక్టు బాధ్యత తీసుకొని ఆ గుంతను మళ్ళీ రిపీట్ కాకుండా శాశ్వత మరమ్మతులు చేయాలని, మండలాల్లో ఎక్కడెక్కడ నటష్టం జరిగిన వివరాలతో ఆగస్టు చివరి వారంలో నిర్వహించనున్న సమీక్షా సమావేశానికి హాజరుకావాలన్నారు.

## ఎస్పీని కలిసిన శిక్షణ ఐఎఫ్ఎస్ అధికారిణి

**ఆదిలాబాద్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

నూతనంగా జిల్లాకు విచ్చేసిన శిక్షణ ఐఎఫ్ఎస్ అధికారిణి చిన్న విశ్వనాథ బుసరెడ్డి మంగళవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క అందజేశారు.



## వైద్యం అందక దూడ మృతి

**బోథ్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

సోనాల మండల కేంద్రంలో మంగళవారం సమయానికి వైద్యం అందక దూడ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. బాధితుడు యోగేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రసవానికి వచ్చిన గేదెకు సమయానికి వైద్యం అందకపోవడంతో మృతి చెందిన దూడ జన్మించింది అని బాధితుడు వాపోయాడు. స్థానికులు మాట్లాడుతూ.. వెటర్నరీ వైద్యులు అందుబాటులో ఉండకపోవడంతో పశువులకు సరైన సమయంలో వైద్యం అందడం లేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రెగ్యులర్ వెటర్నరీ వైద్యుడిని నియమించాలని స్థానికులు కోరుతున్నారు.

## కళాశాలల్లో విద్యాప్రమాణాలు పెంచాలి

**ఆదిలాబాద్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

నేడు ఆదిలాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రిన్సిపల్స్ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సందర్శించారు. ఈ సమావేశానికి బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ప్రత్యేక అధికారి వెంకటేశ్వర రావు హాజరయ్యారు. ఈ సందర్భంలో అసిస్టెంట్ కలెక్టర్ జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల పరిస్థితుల గురించి, అలాగే ఇంటర్మీడి యట్ విద్యా వ్యవస్థ గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రవేశాలు పెంచుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే విద్యా ప్రమాణాలు అకడమిక్ విషయాలపై కొన్ని సూచనలు అందించారు. ప్రత్యేక అధికారి ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించారు.





## బాలయ్య నెక్స్ట్ మూవీపై సాలిడ్ అప్డేట్..!

నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం 'అఖండ తాండవం' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. బోయపాటి శ్రీను దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా, సూపర్ హిట్ అయిన 'అఖండ'కి సీక్వెల్ కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని మొదట 2025 సెప్టెంబర్ 25న విడుదల చేయాలని ప్లాన్ చేశారు. అయితే పలు కారణాల వల్ల ఈ సినిమాను ఈ ఏడాది చివరికి మార్చారు.ఇదిలా ఉండగా, బాలయ్య నెక్స్ట్ ప్రాజెక్ట్ NBK111పై కూడా హైప్ పెరుగుతోంది. ఈ సినిమాను గోపీచంద్ మలినేని డైరెక్ట్ చేయనున్నారు. గతంలో వీరి కాంబినేషన్‌లో వచ్చిన 'వీర సింహారెడ్డి' బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు మరోసారి ఈ కాంబినేషన్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ సినిమాను అక్టోబర్ 2న గ్రాండ్‌గా లాంచ్ చేసి, దసరా తర్వాత రెగ్యులర్ షూట్ ప్రారంభం చేయాలని మేకర్స్ భావిస్తున్నారట.వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మించనున్నారు. థమన్ సంగీతం అందించనుండగా, ఈ సినిమాను 2026 దసరా కానుకగా రిలీజ్ చేయాలనే ప్లాన్‌లో మేకర్స్ ఉన్నారట.



## అందుకే గ్యాప్ వచ్చింది

చాలా రోజుల తర్వాత 'త్రిబాణధారి బార్బరిక్'తో మరోసారి స్క్రీన్‌పై మ్యాజిక్ చూపేందుకు నటి ఉదయభాను సిద్ధమయ్యారు. సత్యరాజ్‌తో కలిసి ఆమె కీలక పాత్రలో నటించిన చిత్రమిది మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ప్రచారంలో భాగంగా పాల్గొన్న ఇంటర్వ్యూలో ఈ సినిమా విశేషాలతో పాటు తన కెరీర్ గురించి ఉదయభాను పంచుకున్నారు. "ఇన్నిరోజులు మంచి పాత్రలు, స్క్రిప్ట్ వినగానే ఓకే చెప్పాలి అనిపించే కథలు రాలేదు. కొన్నిసినిమాల్లో అవకాశం వచ్చింది. కానీ, వాటిల్లో కొన్ని సన్నివేశాలు నచ్చక రిజెక్ట్ చేశాను. అందుకే గ్యాప్ వచ్చింది. 'త్రిబాణధారి బార్బరిక్' నెరేషన్ చేసేటప్పుడే కళ్లకు కట్టినట్లు చూపించారు. డైరెక్టర్ శ్రీవత్స స్పెషల్ ఎఫెక్ట్‌లతో సహా వివరించారు. వెంటనే ఓకే చెప్పా. ఇందులో ఎన్నో ట్విస్ట్‌లు ఉన్నాయి. నేను గతంలో కొన్ని షోలకు వ్యాఖ్యాతగా వ్యవహరించాను. ఆ కార్యక్రమంలో పురాణాలపై ఎన్నో ప్రశ్నలే వచ్చేవి. అప్పటి నుంచే నాకు ఆసక్తి వచ్చింది" అని చెప్పారు.



## ఓజీతో అకీరా ఎంట్రీ ?

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్, దర్శకుడు సుజీత్ దర్శకత్వంలో వస్తున్న కొత్త మూవీ OG. సెప్టెంబర్ 25న విడుదల కానున్న ఈ చిత్రం కోసం పవన్ అభిమానులు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ కీలక అప్‌డేట్ వచ్చింది. పవన్ కళ్యాణ్ కొడుకు అకీరా నందన్ ఓజీలో నటిస్తున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. ఈ చిత్రంలో అకీరా నందన్ ఉంటాడని, ఓ స్పెషల్ రోల్ కోసం అకీరానే ఫైనల్ చేశారనే వార్తలు వస్తున్నాయి. అయితే ఓజీలో పవన్ 3 విభిన్న పాత్రల్లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. అందులో యంగ్ ఏజ్ పాత్ర కూడా ఉంది. దీనికోసమే ఆయన కొడుకు అకీరా నటించినట్లు సమాచారం. అయితే సినిమా విడుదలయ్యే వరకు దీన్ని సీక్రెట్‌గా ఉంచాలని ప్లాన్. ఒకవేళ అకీరా నందన్ ఓజీతో ఎంట్రీ ఇస్తే ఆయనకు ఇదే గ్రాండ్ సిల్వర్ స్క్రీన్ డెబ్యూ అవుతుంది. ఇప్పటివరకు చాలా సినిమాలకు పవన్ రీమేక్‌లే చేశారు. ఇటీవల వచ్చిన హరిహర వీరమల్లు ఒరిజినల్ అయినప్పటికీ ఈ చిత్రానికి యావరేజ్ టాక్ వచ్చింది. గ్రాఫిక్స్‌పై కూడా తీవ్రంగా విమర్శలు వచ్చాయి. దీంతో పవన్ ఫ్యాన్స్ ఓజీ పైనే ఆశలు పెట్టుకున్నారు. సాహో సినిమా తీసిన సుజీత్ డైరెక్షన్‌పై అందరికీ మంచి అభిప్రాయమే ఉంది. అప్పట్లో సాహో అంతగా ఆడకపోయిన స్క్రీన్‌ప్లేకు మాత్రం సుజీత్‌కు ప్రశంసలు వచ్చాయి. అందుకే ఓజీ సినిమా అంచనాలు పెంచుతోంది. ఏడాది క్రితమే ఓజీ గ్లింప్స్‌కు విడుదల చేయగా.. దానికి మంచి గుర్తింపు వచ్చింది. యూట్యూబ్‌లో దానికి 12 మిలియన్లకు పైగా వ్యూస్ వచ్చాయి. ఇక ఆగస్టు 27న వినాయక చవితి సందర్భంగా ఓ పాటను కూడా విడుదల చేయనున్నారు. ఆ తర్వాత సెప్టెంబర్ 2న పవన్ పుట్టినరోజు సందర్భంగా ఈ మూవీకి సంబంధించి మరో కీలక అప్‌డేట్ రానుంది.



## అందాల నిధి..

పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు హీరోయిన్ నిధి అగర్వాల్ తన లేటెస్ట్ ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్ లో షేర్ చేసింది. ఈ ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారిన అందాల బామ నిధి అగర్వాల్. నాగచైతన్యతో కలిసి 2018లో 'సవ్యసాచి' సినిమాలో నటించి టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత ఇస్మార్ట్ శంకర్ తో అందాలు ఆరబోసి కుర్రకారుకు పిచ్చెక్కిచ్చింది. ఇటీవల పవన్ కళ్యాణ్ తో హరిహర వీరమల్లు సినిమాలో నటించి తన అందచందాలు, నటనతో ప్రేక్షకులను మెప్పించింది. సినిమా ఫలితం ఎలా ఉన్నా నిధి అగర్వాల్ కు మాత్రం మంచి మార్కులే పడ్డాయి.ఓ వైపు సినిమాల్లో బిజీగా ఉంటూ సోషల్ మీడియాలోనూ యాక్టీవ్ గా ఉంటుంది ఈ అందాల రాణి. తాజాగా సోషల్ మీడియాలో నిధి అగర్వాల్ షేర్ చేసిన లేటెస్ట్ పిక్స్ వైరల్ గా మారాయి.ఈ ఫొటోలు చూసిన అభిమానులు నిధి అగర్వాల్ కేక.. సూపర్ అంటూ కామెంట్లు చేస్తున్నారు.



# కుభీర్ గణపతులకు ప్రత్యేక గుర్తింపు

- కుభీర్ గణపతులకు రెండు దశాబ్దాలు
- రాష్ట్ర, జిల్లా స్థాయిలో అవార్డులు
- కుభీర్ వినాయకులకు రాష్ట్ర గుర్తింపు గుర్తింపు
- ఆలోచింప చేసే వినాయక విగ్రహాల తయారీ
- మహారాష్ట్ర, జిల్లా నలుమూలల నుంచి అర్డర్లు
- ఉమ్మడి ఆదిలాబాద్, నాందేడ్, నిజామాబాద్, యావత్మాల్ జిల్లాలకు ఇక్కడి విగ్రహాలే..

**కుభీర్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలోని మండల కేంద్రం కుభీర్ వినాయక ప్రతిమల తయారీకి కేంద్ర బిందువుగా నిలుస్తోంది. కుభీర్‌కు చెందిన పర్వత్వార్ సాయిశ్యామ్ తన 13వ ఏట నుండి సుమారు 20 ఏళ్ల కిందట మట్టితో చిన్న చిన్న ప్రతిమలను తయారుచేసి విక్రయించేవారు. ఆ తర్వాత ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో ప్రారంభించారు. కుభీర్‌లోని శివ సాయి ఆలయ సమీపంలో ఖాళీ స్థలాలను కొనుగోలు చేసి రేకుల షెడ్లు ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడే విశ్వబ్రహ్మ కళాధామం ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాలే కాదండోయ్ కర్రతో చేసిన అనేక రకాల విగ్రహాలు జాతీయ నాయకుల ప్రతిమలతో పాటు బండరాళ్లకు చెక్కిన శిల్పకళ ఈయనకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. మహారాష్ట్రతో పాటు ఈ ప్రాంతంలో వివిధ ఆలయాలకు బండరాళ్లపై చెక్కిన విగ్రహాలను అందించారు. దీంతోపాటు ప్రతి ఏటా వివిధ రకాల ఆకృతులు విభిన్నమైన అంశాలతో కూడిన వినాయక విగ్రహాలను తయారుచేసి కుబీర్ అంటేనే వినాయక విగ్రహాలకు పెట్టింది పేరుగా నిలిచింది. రాజస్థాన్ నుంచి రాష్ట్ర పారిస్ ఆంధ్ర నుంచి కొబ్బరి పీచును తెప్పించుకొని ఈ విగ్రహాలకు వినియోగిస్తుంటారు. పెద్ద పరిశ్రమగా తయారైన ఈ కేంద్రంలో ఏడాది పొడవునా పది నుంచి 20 మందికి ఉపాధి దొరుకుతుంది. ప్రత్యేకంగా హైదరాబాద్ విజయవాడ మహారాష్ట్రలోని నాందేడ్ పట్టణాల నుండి రంగురంగుల వస్త్రాలు, పట్టు పంచలు కండువాలు, మెరుపును తెప్పించి వివరాలకు అలంకరిస్తారు.

**వేల సంఖ్యలో..**

జిల్లాలో విగ్రహాల తయారీ కేంద్రాలు స్వల్పంగా ఉన్నప్పటికీ అందులో నాలుగైదు రకాల విగ్రహాలు మాత్రమే అచ్చులతో తయారు చేస్తారు. కానీ కళాకారుడు సాయి శ్యాం తయారు చేస్తున్న విగ్రహాలు వివిధ రకాలుగా అందర్నీ ఆకర్షించే విధంగా ఉంటున్నాయి. దీంతో ఆరు నెలల క్రితం నుండే ఆర్డర్లు ఇస్తారు. మూడు అడుగుల నుండి సుమారు 15 అడుగుల వరకు విగ్రహాలు వందల సంఖ్యలో తయారు చేస్తారు. విగ్రహాలకు డిమాండ్ ఎక్కువగా ఉంటోంది.

**జిల్లా రాష్ట్ర స్థాయి అవార్డులు...**



విగ్రహాల తయారీలో పెరుగాంచిన సాయిశ్యామ్‌ను రాష్ట్ర స్థాయిలో ట్రూ ఇండియన్ అవార్డు, గోల్కొండ హ్యాండీక్రాఫ్ట్ తెలంగాణ అవార్డు, ఉత్తమ శిల్ప కళాకారుడిగా జిల్లా, మండల స్థాయిలో కలెక్టర్ చేతుల మీదుగా పలుమార్లు అవార్డులు అందుకున్నారు. రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ హైదరాబాద్ కమిషనర్ శైలజా రామయ్యర్ కుబీర్‌లోని కళాధామాన్ని సందర్శించి కళాకారుడు సాయి శ్యామ్‌ను అభినందించారు. తమ సంస్థ పరంగా కర్ర, బండ రాళ్లతో చేసిన ప్రతిమలను విక్రయించుకునేందుకు ఎగ్జిబిషన్లో స్టాల్‌ను ఏర్పాటు చేసుకునేందుకు సహకరిస్తామని పేర్కొన్నారు. ఆయన తయారు చేసే విగ్రహాలకు గిరాకీ ఎక్కువ, ఒక్క విగ్రహం కూడా మిగిలిపోవడం ఉండదు. గత 20 ఏళ్లుగా తన కళకు పదును పెట్టి విభిన్న ఆకృతులలో వినాయక విగ్రహాలు తయారుచేస్తూ గుర్తింపు పొందిన సాయి శ్యామ్‌ను అందరూ అభినందిస్తున్నారు.

# ఊరూవాడ గణపతి సంబరాలు



**మంచిర్యాల, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

గణేశచతుర్థి అంటేనే పిల్లలకు అత్యంత ఇష్టమైన పండుగ. బొజ్జ గణపయ్య తయారీ నుంచి అలంకారం, పూజా, నైవేద్యాలు, ఇలా ప్రతి ఒక్క దాంట్లో ఎంతో ఇష్టంగా పాల్గొంటారు. ఎంతో భక్తిశ్రద్ధలతో నవరాత్రులను జరుపుకుంటారు. తఆదిదేవతల్లో తొలి పూజలందుకునే గౌరీసుతుడి రూపం వ్యక్తిత్వ వికాసానికి పాఠం. ఆయనకు చేసే పూజలు జీవవైవిద్యానికే ప్రతీకగా నిలుస్తాయి. రంగుల విగ్రహాల కారణంగా నీటి కాలుష్యం ఎక్కువ అవుతు న్నందున ఇళ్లలో మట్టి విగ్రహాలను పూజించాలని పర్యావరణ వేత్తలు సూచిస్తున్నారు. విఘ్నేశ్వరుడు ప్ర కృతి ప్రియుడు కావడం వలన ఆయన పూజా విధా నంలో కూడా పత్రాలను, నైవేద్యాలను ఆకులతో ఆరా ధించే పండగా వినాయక చవితి ఒక్కటే. ఈ నెల 27 బుధవారం వినాయక చవితి సందర్భంగా జిల్లాలో ఉ త్సవాల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

**21 రకాల పత్రులతో పూజలు...**

వినాయకుడిని ఆరాధించడమంటేనే ప్రకృతిని పూ జించడమని భావిస్తారు. పూజలో వినియోగించే మట్టి నుంచి పసుపు, ఆకులు అణువణువునా ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి. ప్రకృతిలో లభించే 21 రకాల పత్రిలో ఎన్నో ఔషధగుణాలు దాగి ఉన్నట్లు గుర్తించారు. గణ పతికి ఇష్టమైన గరకను పూజలో ఖచ్చితంగా వినియో గిస్తారు. ఉమెత్త ఆకు, దర్భ, రేగు ఆకు, ఉత్తరేణి, జి ల్లేడు, సీతాఫలం, జమ్మి ఆకు, తెల్లమద్ది ఆకు, మారేడు, బిల్వా, మరువక ఆకులు, వర్షాకాలంలోనే లభించే వీటి వలన ఈ సీజన్‌లో వ్యాప్తి చెందే ఆరోగ్య సమస్యలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చెబుతారు. పుష్పం పత్రం, ఫలంతో యం అంటూ అధిదేవుడైనా గణ పతికి తొలిపూజలు అందిస్తారు. వినాయక అష్టోత్తర శతనామాలు చదువు తూ స్వామికి పత్రాలు, పూలతో పూజా చేయాలి. దీపం, నైవేద్యం తాంబూలం, నీరాజనం, మంత్రపుష్పం, ప్రదక్షి ణం చేసిన అనంతరం పంచామృతాలు, కొబ్బరి నీళ్లు క లిపిన తీర్థం తీసుకోవాలి. గణపతి ఉత్సవాల సందర్భంగా పర్యావరణ హితం గా మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పూజించడానికి భక్తు లు మొగ్గు చూపుతున్నారు. ప్లాస్టర్ ఆఫ్ ఫారిస్, రసా యన రంగులతో తయారు చేసి పీఓపీ విగ్రహాలు నీటి ని కలుషితం చేసి హాని కలిగిస్తాయి. పీఓపీ తయారు చేసిన విగ్రహాలు నీటిలో కరుగడానికి సమయం పడుతోంది. అదే మట్టితో తయారు చేసిన విగ్రహం తక్కువ సమయంలో నీటిలో కరిగిపోతుంది. పట్టణంలోని పటేల్ కాలనీలో గణేష్ బొమ్మల పరిశ్రమ లో గణపతి మట్టి విగ్రహాలను సహజ సిద్ధమైన రం గులతో తయారు చేస్తున్నారు. ఎనిమిది ఇంచుల మట్టి విగ్రహం రూ. 30 రూపాయలకు, 7ఫీట్ల మట్టి విగ్ర హం రూ. 14వేల నుంచి 15వేల వరకు అమ్మకాలు జ రుగుతున్నాయి.

## నేడు వినాయక చవితి
## వాడవాడలా వెలిసిన మండపాలు

**మార్కెట్లో సందడి..**

వినాయక చవితి సందర్భంగా మార్కెట్‌లో సందడి నెలకొంది. రెండు రోజుల ముం దు నుంచే వినాయక ప్రతిమలను కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు భక్తులు. వ్యాపారులు రకరకాల వినాయకులను సిద్ధంగా ఉంచారు. రూ. 1500 వందల నుంచి 30 వేల వరకు ధరలు పలికాయి.



# డెంగ్యూతో గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థి మృతి

**తిర్యాణి, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

మండలంలోని పంగిడి మాధర గ్రామానికి చెందిన ఆత్రం అనురాగ్ డెంగ్యూ జ్వరంతో సోమవారం రాత్రి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పంగిడి మాధరలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న అనురాగ్ తీవ్ర జ్వరం రావడంతో గత 15న స్థానిక ఏఎన్ఎం తిర్యాణీ ప్రభుత్వం ఆస్పత్రికి తరలించి, మూడు రోజుల పాటు చికిత్స అందించారు. జ్వరం తగ్గకపోవడంతో మంచిర్యాల తరలించగా డెంగ్యూ అని నిర్ధారణ అయింది. దీంతో మెరుగైన వైద్యం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో సోమవారం రాత్రి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పేర్కొన్నారు.

# దాడికి పాల్పడిన వ్యక్తి రిమాండ్

**ఆదిలాబాద్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

చేపల వ్యాపారిపై దాడికి పాల్పడి బలవంతంగా డబ్బులు లాక్కున్న వ్యక్తిని రిమాండ్‌కు తరలించినట్లు ఆదిలాబాద్ రూరల్ ఎస్సై విష్ణువర్ధన్ తెలిపారు. వివరాల్లోకెళ్తే.. ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారిగూడకు చెందిన గేడం ముత్యాలు చేపలు అమ్ముతున్న క్రమంలో ఖద్దుఏ కలీంఖాన్ అనే వ్యక్తి వచ్చి డబ్బులు ఇవ్వాలని అతనిపై దాడి చేసి.. బలవంతంగా రూ.1500 లాక్కొని వెళ్లినట్లు వెల్లడించారు. మంగళవారం బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు. ప్రజలను బెదిరిస్తూ వసూళ్లు, దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

# ప్రియుడి మోజులో భర్తను కడతేర్చిన భార్య

- కుమారుడి ఫిర్యాదుతో వెలుగులోకి - నిర్మల్ జిల్లా సోన్ మండలం వెల్మల్ గ్రామంలో ఘటన
- నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**సోన్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని ఓ భార్య కట్టుకున్న భర్తను కడతేర్చింది. ఆపై మూర్ఛతో మృతి చెందాడని అందరినీ నమ్మించింది. కుమారుడు అనుమానం వ్యక్తం చేయడంతో హత్య విషయం బయటపడింది. ఈ ఘటన నిర్మల్ జిల్లా సోన్ మండలం వెల్మల్ చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హరిచరణ్ (50), నాగలక్ష్మీ దంపతులు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. నాగలక్ష్మికి మహేశ్ అనే వ్యక్తితో కొన్నాళ్లుగా వివాహేతర సంబంధం ఉంది. వారిద్దరికీ భర్త అడ్డుగా ఉన్నాడని భర్తను అడ్డు తొలగించాలనుకుంది. మంగళవారం మహేశ్ను ఇంటికి పిలిపించి హరిచరణ్‌ను బంధించి దిండుతో ఊపిరి ఆడకుండా చేసి ఇద్దరు కలిసి హత్య చేశారు. అనంతరం బాత్రూమ్లో మూర్ఛ వచ్చి చనిపోయారని చుట్టుపక్కల వారిని బంధువులను నమ్మించి అంత్యక్రియలు పూర్తి చేశారు. మూడు రోజుల తర్వాత కుమారుడు గల్ఫ్ దేశం నుంచి వచ్చి తాను రాకముందే తండ్రి అంత్యక్రియలు చేయడంపై అనుమానం వ్యక్తం చేశాడు. తల్లి తీరు అనుమానాస్పదంగా ఉండటంతో సోన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సోన్ సీఐ, ఎస్సై విచారణ చేపట్టి, హత్య జరిగినట్లు భావించి నాగలక్ష్మిని, మహేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా నేరం అంగీకరించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రక్తపింజర కలకలం

**ఆదిలాబాద్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రక్తపింజర పాము సంచరించడం కలకలం రేపింది. మంగళవారం ఆదిలాబాద్ పట్టణంలోని స్టేడియం వెనుకాల ఉన్న కుమ్మరివాడ కాలనీలో పెద్ద వాటర్ ట్యాంక్ దగ్గర పాము దర్శనమిచ్చింది. ఆరడగుల పొడవుతో ఉన్న రక్తపింజరం రోడ్డుమీద పాకుతుండగా అటుగా వెళ్లే స్థానికులు చూసి ఒక్కసారిగా భయందోళనకు గురయ్యారు. అదే క్రమంలో పామును కట్టెలతో కొట్టి గాయపరచగా.. ఓ వ్యక్తి దానిని చేతిలోకి తీసుకుని విన్యాసాలు చేశాడు. అనంతరం పలువురు కాల్చి చంపారు. మరోవైపు రక్త పింజరం కరిస్తే ప్రాణాలకు ప్రమాదమని స్థానికులు హెచ్చరించారు.



# పంచాయతీకి రెడీ

- ఓటర్లతుది జాబితా సవరణకు ఈసీ షెడ్యూల్
- రేపు ఓటర్ లిస్ట్ విడుదల
- రెండు రోజుల పాటు పార్టీలతో సమావేశం
- ఓటరుతుది జాబితాపై అభ్యంతరాల స్వీకరణ
- సెప్టెంబర్ 25న తుదిత జాబితా విడుదలల

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిపై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లో ఫొటోతో కూడిన ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని జిల్లా పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. అయితే ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫొటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణ చేస్తారని ఎన్నికల సంఘం తెలిపింది. ఈ ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. గతంలో గడువు ముగిసినా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదంటూ పలువురు తెలంగాణ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లను విచారించిన హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. 2024, జనవరి 31వ తేదీతో సర్పంచుల పదవీ కాలం ముగిసింది. దీంతో ఏడాదిన్నరగా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదంటూ పలువురు కోర్టును ఆశ్రయించారు. దీంతో పై విధంగా కోర్టు తీర్పు వెలువరించింది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లు తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొందింది. అనంతరం కేంద్రానికి పంపింది. దీనిపై కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ నేపథ్యంలో ఈ బిల్లును అమోదించాలంటూ తెలంగాణలోని అధికార కాంగ్రెస్ పార్టీతోపాటు ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు దేశ రాజధాని న్యూఢిల్లీ వేదికగా ఆందోళనలు చేపట్టిన విషయం విదితమే. ఇంకో వైపు ఈ బిల్లు ఆమోదం కోసం అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీతోపాటు బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు ఒకదానిపై ఒకటి విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటున్నాయి.



## 75 మంది టీచర్లకు పదోన్నతి

ఆదిలాబాద్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)

జిల్లాలో ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ పోస్టులను ప్రభుత్వం పదోన్నతుల ద్వారా భర్తీ చేసింది. ఇందులో భాగంగా 75 మంది ఎస్జీటీలకు ప్రమోషన్ లభించింది. జిల్లాలో మొత్తం 137 పోస్టులు ఖాళీగా ఉండగా, ఆయా కేటగిరీల్లో అర్హత గల ఉపాధ్యాయులు లేకపోవడంతో పోస్టులు పూర్తిస్థాయిలో భర్తీ కాలేదు. సోమవారం ఉపాధ్యాయులు వెబ్ఆప్షన్ ఇవ్వగా, మంగళవారం ఉదయం పదోన్నతికి సంబంధించిన ఉత్తర్వులను విద్య శాఖ అధికారులు జారీ చేశారు. ప్రభుత్వ యాజమాన్యంలో 8 మందికి, లోకల్ బాడీలో 67 మందికి పదోన్నతి లభించింది. ప్రభుత్వ యాజమాన్యంలో తెలుగు మీడియంలో ఇద్దరికి పీఎస్ హెచ్ఎంలుగా, స్కూల్ అసిస్టెంట్ గణితంలో 1, సాంఘిక శాస్త్రం 1, హిందీ మీడియంలో సాం ఘికశాస్త్రం 1, ఉర్దూ మీడియంలో సాంఘిక శాస్త్రం 1, స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్‌లో ఇద్దరికి పదోన్నతులు లభించాయి. లోకల్‌బాడీలో 28 మందికి పీఎస్ హెచ్ఎంలుగా, నలుగురికి స్కూల్ అసిస్టెంట్ హిందీ, స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ 12, గణితంలో 4, బయోసైన్స్‌లో 5, ఫిజికల్ సైన్స్ 2, సాంఘిక శాస్త్రం 19, ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో ఒకరికి పదోన్నతులు లభించాయి. కాగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు రిపోర్టు చేసి విధుల్లో చేరారు.

## రైతులు ఎవరూ అధైర్యపడొద్దు

**వరద బాధితులందరినీ ఆదుకుంటాం - ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**





సిరికొండ, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)

వరద బాధిత రైతులు అధైర్యపడొద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో మండలంలో దెబ్బతిన్న పంటలను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. కొండాపూర్ శివారు చిక్మన్ వాగు సమీపంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతు లతో మాట్లాడారు. నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సర్వే కొనసాగుతుందని, బాధిత రైతులందరికీ పరిహారం అందేలా చూస్తామన్నారు. కాగా, చిక్మన్ ప్రాజెక్టుకు గేట్లు బిగించాలని రైతులు కలెక్టర్‌కు విన్నవించారు. అనంతరం మండల కేంద్రంలోని పీఏసీఎస్‌ను కలెక్టర్ తనిఖీ చేశారు. స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే మండల కేంద్రంలోని కేజీబీవీని సందర్శించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. తహసీల్దార్ తుకారాం, ఎంపీడీవో రవీందర్, జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్, ఏవో శ్రద్ధారాణి, ఎంపీవో సంతోషకుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్, మండల విద్యాధికారి సునీల్,పంచాయతీ కార్యదర్శి సూర్యప్రకాశ్ ఉన్నారు.

## పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య



మంచిర్యాల, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)

జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్ సమీపంలో రైల్వే ట్రాక్ పక్కనే పురుగుల మందు తాగి ఒకరు ఆత్మహత్య చేసుకున్నట్లు జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ సంపత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రానికి చెందిన ఆజ్మీర సుకేందర్ (27) హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ కం పెనీలో సూపర్వైజర్ గా పని చేసుకుంటూ జీవనం సాగింతచేవాడు. 15రోజుల క్రితం సుకేందర్ భార్య రాజేశ్వరి ప్రసవించగా కుమారుడు పుట్టి చనిపోయాడు. రాజేశ్వరి తల్లిదండ్రుల నిర్లక్ష్యంతోనే కొడుకు పుట్టగానే చనిపోయాడని ఇటీవల భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన సుకేందర్ ఈ నెల 25న రాత్రి హైదరాబాద్ నుంచి మంచిర్యాలకు వచ్చి రాజీవ్‌నగర్ సమీపంలోని రైల్వే ట్రాక్ పక్కనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఘటనా స్థలంలో పురుగుల మందు డబ్బాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.



## పేకాట రాయుళ్ల అరెస్ట్

లక్షెట్టిపేట, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)

పట్టణంలోని బస్టాండ్ సమీపంలో నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం ఎస్సై తన బృందంతో పేకాట స్థావరంపై దాడి చేశారు. పేకాట ఆడుతున్న 11మందిని నిందితులు షారూక్, అజీమ్, తాండ్ర ప్రదీప్ గౌడ్, షేక్ రియాజ్, షేక్ ఆర్బాజ్, షేక్ ఆర్షద్, అహ్మద్ జమీర్, సద్దాం, సైమాన్, గోయికారి రాజు, తౌటం రమేష్ లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి 4080 రూపాయల నగదు 3 సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై గోపతి సురేష్ తెలిపారు.

## చెరువులో పడి పశువుల కాపరి మృతి

కుంటాల, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)



మండలంలోని అంబకంటి గ్రామానికి చెందిన పశువుల కాపరి పొన్నవేని భోజన్న (48) కొత్త చెరువులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. అంబకంటి గ్రామానికి చెందిన భోజన్న సోమవారం ఉదయం పశువులను మేపడానికి రోజులాగే గ్రామ శివారుకు వెళ్లాడు. సాయంత్రమైనా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కొత్త చెరువులో గజ ఈతగాళ్లతో గాలించగా మంగళవారం మృతదేహం లభించింది. మృతుడికి భార్య లక్ష్మి, కూతురు, కుమారుడు ఉన్నారు. లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అత్తపై అల్లుడి దాడి.. కేసు నమోదు

ఆసిఫాబాద్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)

అత్తపై దాడి చేసిన కేసులో అల్లుడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ బాలాజీ వరప్రసాద్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఆసిఫాబాద్ పట్టణంలోని హడ్కో కాలనీ జులా సరితపై అల్లుడు హైమత్ మద్యం మత్తులో అకారణంగా ఆమెను దూషించి.. ఇటుకతో తలపై దాడి చేయగా సదరు మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదుతో అల్లుడు హైమత్ పై కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

## తహసీల్దార్ ఎదుట పాత నేరస్తుల బైండోవర్

మంచిర్యాల, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)

గతేడాది గణేశ్ నవరాత్రోత్సవాల్లో జిల్లా కేంద్రంలో గొడవ లకు పాల్పడిన 13 మంది పాత నేరస్తులను మంగళవారం స్థానిక తహసీల్దార్ రఫతుల్లా హుస్సేన్ ఎదుట బైండోవర్ చేసినట్లు సీఐ ప్రమోద్ రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గతేడాది జరిగిన గణేశ్ నవరాత్రోత్సవా ల్లో హింసాత్మక ఘటనలకు ప్రేరేపించిన వారిని, గొడవలకు పాల్పడినవారిని గుర్తించినట్లు తెలిపారు. భవిష్యత్‌లో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా, శాంతి భద్రతలకు విఘాతం కల్పించకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా వారిని బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. అయినా తీరు మార్చు కోకుండా నేరాలు, హింసాత్మక ఘటనలకు పాల్పడితే రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ఏఎస్సై సత్తయ్య ఉన్నారు.

## మద్యం మత్తులో ఒకరి ఆత్మహత్య



బీమారం, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)

భీమారం గ్రామంలోని ఐటీడీఏ కాలనీకి చెందిన మారం చందు (42) మద్యం మత్తులో గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై శ్వేత తెలిపిన వివరాల ప్రకారం.. ఐటీడీఏలో నివాసముంటున్న చందు కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొనేళ్లుగా మద్యానికి బానిసయ్యాడు. ఈనెల 25న మద్యం మత్తులో ఇంట్లోనే ఉన్నాడు. ఈ క్రమంలో గడ్డి మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే ఆతడిని చికిత్స నిమిత్తం మంచిర్యాలలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు.





# విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించాలి

## అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**సిర్పూర్ (టి), ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులకు రోజు గంట పాటు కంప్యూటర్ విద్యను అందించాలని ఇన్‌చార్జి డీఈవో, అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు పట్టిక, వసతుల కల్పన, మధ్యాహ్న భోజనం, కంప్యూటర్ విద్య తదితర వాటిని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ప్రతి రోజు గంట పాటు కంప్యూటర్ విద్యను బోధించాలన్నారు. ఈ సందర్భంగా స్వయంగా విద్యార్థులకు కంప్యూటర్ విద్యను బోధించారు. అలాగే మధ్యాహ్న భోజనంను పరిశీలించి భోజన విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అదే విధంగా విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులు వంత శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. అనంతరం ఇంకుడు గుంతకు భూమి పూజ చేశారు. అనంతరం లోనవెల్లి పీహెచ్‌సీను సందర్శించి అక్కడ వసతులు, ఆసుపత్రిలో రోగులకు ఏర్పాటు, మందుల నిలువలను అడిగి తెలుసుకున్నారు. విధులను పకడ్బందీగా నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో సత్యనారాయణ, ఎంఈవో వేణుగోపాల్ రావు, ప్రధానోపాధ్యాయులు సదాశివుడు, సీఆర్పీ పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగుల రూ.6వేల పెన్షన్ హామీ ఏమైంది?

**ఇంద్రవెల్లి, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

వికలాంగుల రూ.6 వేల పెన్షన్ హామీ ఏమైందని, వికలాంగులను మోసం చేయడమే కాకుండా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికుల పెన్షన్ రూ.4 వేల వరకు పెంచుతామని ఇచ్చిన హామీ అధికారంలోకి వచ్చి 18 నెలలవుతున్నా పింఛన్ ఎందుకు పెంచడంలేదని వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కల్లెపెల్లి ప్రేమ్‌రాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచుతానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాటతప్పిందన్నారు. మోసపూరిత హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా.. పట్టించుకున్న నాథుడే లేరని అన్నారు. వికలాంగుల మహా గర్జన కార్యక్రమాన్ని హైదరాబాదులో లక్షలాది మందితో చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ఈనెల 30న ఇంద్రవెల్లి మార్కెట్ యార్డులో జాతీయ అధ్యక్షులు ఎన్. గోపాల్, జాతీయ అధ్యక్షురాలు సూర్యవంశీ సుజాత వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సెప్టెంబర్ 9న ఎల్బీ స్టేడియంలో లక్షలాదిమంది వికలాంగులతో మహాగర్జన కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యవంశీ దేవిదాస్, మండల అధ్యక్షులు సంతోష్, ఎంఆర్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి శీను మాదిగ, మండల అధ్యక్షులు ఆందారే బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలు గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

**బోథ్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి తనవంతుగా ప్రత్యేక కృషి చేస్తానని ఇటీవల గ్రంథాలయ నూతన చైర్మన్‌గా నియమితులైన మల్లెపూల నర్సయ్య పేర్కొన్నారు. బోథ్ మండల కేంద్రంలోని పురాతన గ్రంథాలయానికి రూ.50 లక్షల నిధులు మంజూరు చేసి దాని అభివృద్ధికి కృషి చేస్తానని చైర్మన్ వెల్లడించారు. మంగళవారం బోథ్ గ్రంథాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. గ్రంథాలయంలో ఉన్న బుక్స్ ను, వార పత్రికలు, వార్తా పత్రికలను పరిశీలించి, స్టాక్ రిజిస్టర్ లను పాఠకులకు గల సౌకర్యాలపై పర్యవేక్షించారు. అంతకు ముందు గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా బోథ్ పట్టణానికి రావడంతో నర్సయ్యను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు.



# ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తి డా.ప్రవీణారెడ్డి

**జన్నారం, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

జన్నారం దండేపల్లి, లక్షట్‌పేట, కడెం, దస్తురాబాద్ మండలాల మహిళల గుండెల్లో చిరస్థాయిగా వ్యక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ డా. ప్రవీణారెడ్డి అని జన్నారం మండల మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని డీసెంట్ మెడికల్ ముందు డా.ప్రవీణారెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మండలాల మహిళలకు ఎంతోమందికి కాన్పులు చేసి అమ్మ అనిపించుకున్న మహా నాయకురాలు అన్నారు. పేద ప్రజలకు తమ సేవలు అందించిన వ్యక్తి అని కొనియాడారు. అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందడం బాధాకరమన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు మధుసూదన్ రావు, శంకరయ్య, లక్ష్మణ్, రజాక్, భరత్ కుమార్, మున్వర్ అలీ ఖాన్, నరసయ్య, ప్రభుదాస్, ముత్యం రాజన్న శ్రీరాముల గంగాధర్ రవి ముదిరాజ్, డా.లక్ష్మణ్ ప్రవీణారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# విద్యార్థినులు క్రీడల్లో రాణించాలి

**ఆసిఫాబాద్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

క్రీడల్లో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. జాతీయస్థాయి నెట్ బాల్ క్రీడలకు ఎంపికైన విద్యార్థినిలను మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడల్లోనూ ముందు వరుసలో ఉండాలని ఆకాంక్షించారు. జాతీయస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలువాలని సూచించారు. ఈనెల 28 నుండి 31 వరకు హర్యానా రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోటీలలో శాలిని, నిహారిక పాల్గొంటారని నెట్ బాల్ అధ్యక్షకార్యదర్శులు అహ్మద్, తిరుపతి తెలిపారు.





# టీపీఏ స్థాపనకు వినతి

**మంచిర్యాల, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

అర్హత కలిగిన సైకాలజిస్ట్‌లు ప్రభుత్వ గుర్తింపు పొందేందుకు, వారి పేర్లను నమోదు చేసుకునేందుకు ఒక అధికారిక వేదిక అత్యవసరమని, దానికి "తెలంగాణ సైకాలజిస్ట్ కౌన్సిల్" స్థాపన తక్షణ అవసరమని కోరుతూ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు మంగళవారం జిల్లా తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ (టిపిఏ) నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిపిఏ జిల్లా అధ్యక్షులు రంగు వేణు కుమార్ మాట్లాడుతూ... ఎనిమిదేళ్లుగా తెలంగాణ సైకాలజిస్ట్ కౌన్సిల్ ఏర్పాటు కోసం ప్రభుత్వాల వద్ద టిపిఏ నిరంతర ప్రయత్నాలు కొనసాగిస్తుందన్నారు. విద్యార్థుల, యువత ఆత్మహత్యల శాతం ఆందోళనకరంగా పెరుగుతున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులో విద్యార్థుల మానసిక ఆరోగ్యం కోసం ప్రతి విద్యాసంస్థ, హాస్టల్‌లో సైకాలజిస్ట్‌ల నియామకం తప్పనిసరి చేయాలని స్పష్టం చేసిందనీ. అంతేకాక, 90 రోజుల్లోపు అమలు చేయాల్సిన 15 ముఖ్య మార్గదర్శకాలను కేంద్ర ప్రభుత్వానికి ఆదేశించిందన్నారు. ఈ తీర్పు ద్వారా వ్యక్తిత్వ వికాసం, మానసిక శ్రేయస్సు, వ్యసనాల నివారణ, ఆత్మ విశ్వాసం పెంపులో సైకాలజిస్ట్‌ల పాత్ర ఎంత కీలకమో సమాజానికి మరింత స్పష్టమైందన్నారు.

# నాణ్యమైన భోజనం అందించాలి

**జన్నారం, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండల కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని మండల ఎంపీడీవో ఉమర్ షరీఫ్ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం విద్యార్థులు కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని వార్డెన్ గణేష్‌కు సూచించారు. ఆశ్రమ పాఠశాల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాహుల్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# బెల్లంపల్లి ఆర్పీఎఫ్ ఎస్సైకి పదోన్నతి

**బెల్లంపల్లి, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి ఆర్పీఎఫ్ ఎస్సై వెంకట్రావు రైల్వే విభాగంలోని స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఈ మేరకు ఆయన సికింద్రాబాద్ రైల్వే డివిజన్‌లో రిపోర్ట్ చేశారు. బాపట్లకు చెందిన ఎస్సై వెంకట్రావు 1998లో రైల్వే కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. ఐదేళ్లపాటు నిజామాబాద్‌లో ఆర్‌పిఎఫ్‌ఎ ఎస్ఐగా పని చేస్తూ తెనాలి, విజయవాడ రైల్వే డివిజన్‌లలో ఎస్సైగా పనిచేశారు. రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్‌లో సికింద్రాబాద్‌లో విధులు నిర్వర్తించిన ఆయన బెల్లంపల్లి రైల్వే డివిజన్ ఆర్పీఎఫ్ ఎస్సైగా నాలుగు నెలల కిందట బాధ్యతలు చేపట్టారు. అనతి కాలంలోనే రాయలసీమ రైల్వే డివిజన్ గుంతకల్లు ఆర్పీఎఫ్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. బెల్లంపల్లి రైల్వే డివిజన్ లో ఎస్సై గా పనిచేయడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని వెంకట్రావు తెలిపారు. బెల్లంపల్లి ప్రాంత ప్రజలతో తనకు మంచి సాన్నిహిత్యం ఏర్పడిందని,తనకు తోబుట్టువుల ప్రేమను ఇక్కడి ప్రజలు మరిపించారని భావోద్వేగాన్ని పంచుకున్నారు. తాను పనిచేసిన బెల్లంపల్లి ప్రాంత ప్రజలను, సహ సిబ్బంది అందించిన సహకారాన్ని ఎప్పటికీ మరచిపోలేనని చెప్పారు.రైల్వే ఆస్తుల పరిరక్షణ, ప్రయాణికుల భద్రత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బంది కి సూచించారు. విధి నిర్వహణలో తనకు జీఆర్‌పి సిబ్బంది ఎనలేని సేవలు అందించారని చెప్పారు.






## ఎదుగుదలను చూసి ఓర్వలేకనే

# ఫహీం ఖురేషిపై బీఆర్ఎస్ దుష్ప్రచారం

### రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అల్మాస్ ఖాన్

**నిర్మల్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
రాజకీయంగా అంచెలు,అంచెలుగా ఎదుగుతున్న రాష్ట్ర మైనారిటీ విద్యా సంస్థల చైర్మన్ ఫహీం ఖురేషి ఎదుగుదలను చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు ఆయనపై దుష్ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అల్మాస్ ఖాన్ అన్నారు. రాజకీయాల్లో ఫహీం ఖురేషి వేగంగా ఎదుగుతున్న తీరును వారు జీర్ణించుకోలేక ఈర్ష్య తో ఆయన్ను అబాసూపాలు చేసేందుకు కుట్ర పన్నుతున్నారనిఅల్మాస్ ఖాన్ ఆరోపించారు.బిఆర్ఎస్ నాయకులు తమ పద్దతి మార్చుకొక పోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఫహీం ఖురేషి నిజాయితీ గల నాయకుడని అన్నారు. రాహుల్ గాంధీ, మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో నడుచుకొంటూ కాంగ్రెస్ పార్టీ నైతిక విలువలు కాపాడుతు ముందుకు వెళ్తున్న మైనారిటీ నాయకుడి పై బిఆర్ఎస్ నాయకులు పనిగట్టుకొని దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అల్మాస్ ఖాన్ పేర్కొన్నారు.

## అడవి పంది దాడిలో గిరిజనుడు మృతి

# 10లక్షల రూపాయల చెక్కు అందజేత

**ఉట్నూర్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
అడవి పంది దాడిలో గిరిజనుడు మృతి చెందగా ఆ కుటుంబానికి 10లక్షల రూపాయల చెక్కును మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉట్నూర్ మండలంలోని రాజులమడుగు గ్రామానికి చెందిన కొడప లక్ష్మణ్ అనే గిరిజనుడు అడవి పంది దాడి చేయగా ఆయన మృతి చెందాడని తెలిపారు. కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబానికి ప్రభుత్వం 10లక్షల రూపాయల చెక్కును మృతుని భార్య లక్ష్మీ అందజేసి కుటుంబాని ప్రభుత్వం ఆదుకుందన్నారు. ఈ కార్యక్రమంలో బిర్సాయి పేట్ ఎఫ్ఆర్వో అరుణ, ఫారెస్ట్ అధికారులు సీతారాం తదితరులు ఉన్నారు.






# ఇద్దరు ఉద్యోగులపై వేటు

### విధుల పట్ల నిర్లక్ష్యం - ఉత్తర్వులు జారీ చేసిన ఐటీడీఏ పీవో

**ఆసిఫాబాద్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు ఉద్యోగులపై వేటు వేస్తూ మంగళవారం ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. తిర్యాణీ మండలంలోని పంగిడి మాధర గిరిజన ఆశ్రమ పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థి ఆత్రం అనురాగ్ డెంగ్యూతో సోమవారం రాత్రి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన నేపథ్యంలో పాఠశాల హెచ్ఎం సాగర్ ను సస్పెండ్ చేయగా ఏఎన్ఎం సువర్ణను విధుల నుంచి తొలగిస్తూ పీవో ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థి ఆరోగ్యంపై హెచ్ ఎం. ఏఎన్ఎం అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం వల్లే హెచ్ఎంను సస్పెండ్ చేసి ఏఎన్ఎంను విధుల నుంచి తొలగించినట్లు డీటీడీవో తెలిపారు.



## సైనిక్ సంక్షేమ భవన్‌లో

# లీగల్ సర్వీసెస్ క్లినిక్ ప్రారంభం

**ఆదిలాబాద్, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా సైనిక్ సంక్షేమ భవన్‌లో లీగల్ సర్వీసెస్ క్లినిక్‌ను మంగళవారం తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల్లో ఏర్పాటు చేసిన లీగల్ సర్వీసెస్ క్లినిక్లను ప్రారంభించటంలో భాగంగా ఆదిలాబాద్‌లోనూ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి కె.ప్రభాకర్ రావు మాట్లాడుతూ.. మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# యశోదలో అరుదైన శస్త్ర చికిత్స

**మంచిర్యాల, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ యువకుడు నడకను కోల్పోవడంతో హైదరాబాద్ హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్‌లో అరుదైన సయాటిక్ నరాల శస్త్ర చికిత్సను నిర్వహించి రోగిని నడిపించడంలో విజయవంతమైనట్లు హాస్పిటల్ వైద్యుడు కన్సల్టెంట్ ప్లాస్టిక్ అండ్‌రీ కన్స్ట్రక్షన్ సర్జన్ డాక్టర్ పి.ప్రకాష్ తెలిపారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నార్తిన్ హొటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లా చింతనమనేపల్లి కి చెందిన ఎలుములకు పవన్ కుమార్(24) అనే యువకుడు డిగ్రీ పూర్తి చేసి ఇన్సూరెన్స్ అడ్వైజర్‌గా పని చేస్తున్నాడు.ఓ రోడ్డు ప్రమాదంలో తుంటి, తొడ భాగం విరిగి తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో సర్జరీ నిర్వహించారు. శస్త్ర చికిత్స తరువాత తీవ్రమైన సయాటిక్ నరాల గాయం, కాలు కింద పెట్టకుండా, తీవ్రమైన న్యూరోపతి నొప్పితో తొమ్మిది నెలలుగా ఇబ్బంది పడ్డాడు. చివరికి యశోద హాస్పిటల్‌లో చేర్పించారు. యశోదలో శస్త్ర చికిత్స చేసి పవన్‌ను రెండు నెలల్లో యధావిధిగా నడిపించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ పాలకుర్తి నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




## మట్టి గణనాథుని పూజిద్దాం

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం

**ఇంద్రవెల్లి, ఆగస్టు 26 (ప్రభాత సమాచారం)**
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ గణనాథులకు బదులు మట్టితో తయారు చేసిన గణనాథులను పూజించాలనే లక్ష్యంతో గత 2ఏళ్లుగా మట్టి గణనాథులను ప్రజలకు పంపిణీ చేస్తున్నట్లు సట్వాజీ ఫడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సామాజిక కార్యకర్త వరుణ్ ఫడ్ పాటిల్ తెలిపారు. మంగళవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కు మట్టితో తయారు చేసిన గణనాథుడిని అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం కృషి చేయాలని, పెరుగుతున్న కాలుష్యాన్నీ దృష్టిలో ఉంచుకొని సహజ సిద్ధమైన వనరులను వాడుకోవాలని సూచించారు. సట్వాజీ ఫడ్ ఫౌండేషన్ పేదలకు అందిస్తున్న సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.



విలేకరులు
కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY